ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

నిబంధనల ప్రకారం
పీఎం విశ్వకర్మ అందించాలి



03

తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | గురువారం | 28.11.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అమూల్యం



# తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు

ప్రధాని మోడీని కలిసిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

తెలంగాణ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌తో విసిగిపోయారు

కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలి

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**
ప్రధాని నరేంద్రమోదీని తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిశారు. వారితో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా వారు ప్రధాని మోదీకి శాలువా కప్పి సత్కరించారు. ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రధాని ఆప్యాయంగా పలకరించారు. వారితో వివిధ అంశాలపై మాట్లాడారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎన్డీఏ సర్కార్ విజయం సాధించగా.. మిగతా రాష్ట్రాల్లో కూడా కాషాయ జెండా ఎగరేసేందుకు ఇప్పటి నుంచే కసరత్తు షురూ చేశారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి.. వచ్చే ఎన్నికల వరకు తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకు వచ్చేలా చూడాలని.. కమలనాథులకి దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగనే తెలంగాణ బీజేపీ ప్రజాప్రతినిధులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణ బీజేపీ శాసనసభ్యులతో, ఎంపీలతో చాలా మంచి సమావేశం జరిగిందని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఉనికి వేగంగా విస్తరిస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌తో విసిగిపోయారని.. అంతేకాక బీఆర్ఎస్ దుష్టపాలన వల్ల కలిగిన భయంకరమైన జ్ఞాపకాలతో ఉన్నారని ప్రధాని అన్నారు. తెలంగాణ ప్రజలు ఆశతో బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ తన స్వరాన్ని గట్టిగా వినిపిస్తూనే ఉంటుందన్నారు. మా కార్యకర్తలు మా అభివృద్ధి ఎజెండాను వివరిస్తూనే ఉంటారని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

మిగతా 2లో..



## రణరంగంగా దిలావర్‌పూర్

ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా స్థానికులు ఆందోళన

గుండంపల్లిలో ఆందోళనకారులను అరెస్ట్ చేసేందుకు పోలీసు యత్నం

పోలీసులు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం

అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన

02

## 'ధరణి'ని అడ్డుపెట్టుకొని భూములు కాజేశారు

బీఆర్ఎస్ కాజేసిన భూముల వివరాలు బయటకు తీస్తాం

కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవు

పసలేని విమర్శలతో ప్రతిపక్షాలకు ప్రయోజనం ఉండదు

అభివృద్ధి చూసి ఓర్వలేక కాకుల్లా అరుస్తున్నారు

హైడ్రా, మూసీ విషయంలో ఆలోచించాకే ముందుకెళ్తున్నాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



02



## కేటీఆర్ నిర్మల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- ఇథనాల్ పరిశ్రమకు బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతిచ్చింది
- ఇప్పుడు అబద్ధాలు చెబుతున్నారు
- ఆ పరిశ్రమ బీఆర్ఎస్ ముఖ్య నేత కుటుంబానిదేనిదే
- మంత్రి సీతక్క

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**
నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ ఇథనాల్ పరిశ్రమకు బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని, ఇప్పుడు అబద్ధాలు చెబుతున్న కేటీఆర్ నిర్మల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. అబద్ధాల పునాదుల మీద తిరిగి

మిగతా 2లో..

02


## ఒవైసీ బ్రదర్స్ నిర్మాణాలను కూల్చరా?

### పేద, మధ్య తరగతి వారి ఇళ్లను కూల్చేస్తారా?

హైడ్రా, మూసీ ప్రక్షాళన, ఫార్మా పేరుతో భూములు లాక్కుంటారా?

మూసీ కంటే ముందు ఇచ్చిన హామీలు అమలు చేయండి

మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**
పేద, మధ్యతరగతి వర్గాల ఇళ్లను కూల్చేస్తున్నాడని, కానీ కాంగ్రెస్ ఉన్నత వర్గం, వారి బీఆర్ఎస్ మిత్రపక్షం, ఒవైసీ సోదరుల విశాలమైన అక్రమ నిర్మాణాలను, రాజభవనాల వంటి ఫాంహౌస్‌లను మాత్రం కూల్చడం లేదని మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, భూసేకరణ, రహదారుల పేరుతో ఫార్మా కంపెనీల పేరుతో భూములు లాక్కుంటున్నారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని

మిగతా 2లో..



## రైతులను దగా చేసినందుకు పండుగ చేస్తున్నావా

- ఏడాది పాలనలో 563 మంది రైతులు ప్రాణాలు పోయాయి
- రుణమాఫీ ఎగ్గొట్టారు.. రైతుభరోసా బోగస్ చేశారు
- ఎన్నికల ముందు చెప్పింది కొండంత, ఇప్పుడు చేసేది గోరంత
- రేవంత్ రెడ్డిని నిలదీసిన మాజీ మంత్రి హరీశ్‌రావు

02

## అధికారులు నిద్రపోతున్నారా?

మాగనూర్ ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు ఏం చేస్తున్నారు?

అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం




02

## బీఆర్ఎస్ 'గురుకుల బాట'

నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు గురుకులాలను పరిశీలిస్తాం

గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది

సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు

ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



02



02

## హైదరాబాద్‌లో చెరువుల పరిరక్షణ మాదే

- హెచ్ఎండీఏ పరిధిలో 3,532 చెరువులు
- వాటన్నింటికీ బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ నిర్ధరించాలని ఆదేశం
- ఇప్పటి వరకు 2,793 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేశాం
- విచారణలో హెచ్ఎండీఏ కమిషనర్
- తదుపరి విచారణ డిసెంబర్ 30కి వాయిదా

## ఆ ఇథనాల్ ఫ్యాక్టరీ తలసాని కొడుకుది

04

ఇథనాల్ పరిశ్రమకు పర్మిషన్ ఇచ్చిందే బీఆర్ఎస్‌ఎ

ఇప్పుడేమీ తెలియనట్లు రైతులను రెచ్చగొడుతున్నారు

నిర్మల్ ప్రజలు నిజాలు తెలుసుకోవాలి

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్





# కేటీఆర్ నిర్మల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ భావిస్తోందని విమర్శించారు. ఆమె మాట్లాడుతూ ఇథనాల్ పరిశ్రమ బీఆర్ఎస్ ముఖ్య నేత కుటుంబానికి చెందినదేనని ఆరోపించారు. అందుకే ఈ కంపెనీకి అనుమతులు ఇచ్చింది కూడా గత బీఆర్ఎస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలే అన్నారు. ఈ పరిశ్రమ విషయంలో కుట్రలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన కంపెనీలో బీఆర్ఎస్ ముఖ్యనేత కొడుకు, అల్లుడు డైరెక్టర్లుగా ఉన్నారని తెలిపారు. దీనిపై కేటీఆర్ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇథనాల్ ఫ్యాక్టరీపై బీఆర్ఎస్ దొంగనాటకాలు బంద్ చేయాలన్నారు. గత ప్రభుత్వం ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులిస్తే తమ ప్రభుత్వం నిలిపేసిందన్నారు. కిరాయి మనుషులతో సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో చెరువుల పరిరక్షణ మాదే

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

నగరంలోని అన్ని చెరువులపై పూర్తి పర్యవేక్షణ తమదేనని హైకోర్టు స్పష్టం చేసింది. రామమ్మ చెరువు బఫర్‌జోన్‌లో నిర్మాణాలు జరగకుండా చూడాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. హెచ్ఎండీపీ పరిధిలో 3,532 చెరువులు ఉన్నాయని జులైలో విచారణ సందర్భంగా ప్రభుత్వం తెలపగా.. వాటన్నింటికీ బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ నిర్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. బుధవారం హెచ్ఎండీపీ కమిషనర్ విచారణకు హాజరై ఇప్పటి వరకు 2,793 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేసినట్టు తెలిపారు. 530 చెరువులకు తుది నోటిఫికేషన్లు పూర్తయినట్టు వెల్లడించారు. హైదరాబాద్ పరిధిలోని అన్ని చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను నిర్ధరిస్తూ తుది నోటిఫికేషన్ జారీకి 3 నెలల సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరగా.. అందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి విచారణను డిసెంబరు 30కి వాయిదా వేసింది.



# తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

**రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపట్టిపోతోంది : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమిటని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్రకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప కాంగ్రెస్ సాధించిందేమీ లేదన్నారు. 'సమస్యలపై మాట్లాడితే నా డీఎన్ఏ ఏంటని మాట్లాడుతున్నారు.. నాది భారతీయ జనతా పార్టీ డీఎన్ఏ. మిగతావారి మాదిరిగా పది పార్టీలు తిరిగిన డీఎన్ఏ కాదు. డిసెంబరు 1 నుంచి 5 వరకు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం. ఇప్పటికైనా నిర్మాణాత్మకంగా పాలనపై కాంగ్రెస్ దృష్టి పెట్టాలి. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలతో తెలంగాణ నష్టపోతోంది. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపట్టిపోతోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటే' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

# రణరంగంగా దిలావర్‌పూర్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**




నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌లో ఉద్రికత్త కొనసాగుతుంది. ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా స్థానికులు ఆందోళనలు చేపట్టారు. మంగళవారం రాత్రి పరిశ్రమకు వ్యతిరేకంగా నాలుగు గ్రామాల రైతులు రాస్తారోకో నిర్వహించారు. దీంతో జిల్లా అధికారులు 20 మంది రైతులను చర్చకు రావాలని ఆహ్వానించారు. మరోవైపు గుండంపల్లిలో ఆందోళన చేస్తున్న వారిని అదుపులో తీసుకునేందుకు పోలీసులు రెండు వాహనాల్లో వెళ్లారు. అక్కడ ఆందోళన చేస్తున్న వారిని వాహనాలు ఎక్కించే క్రమంలో స్థానికులకు, పోలీసులకు తీవ్ర వాగ్వాదం జరిగింది. పురుగుల మందు డబ్బాలతో మహిళలు రోడ్డుపైకి వచ్చారు. పోలీసులపై ఆందోళన కారులు రాళ్లు రువ్వడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఏది ఏమైనా ఇథనాల్ పరిశ్రమను అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ వద్ద జాతీయ రహదారిపై నాలుగు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో వచ్చి నిరసన తెలిపారు. దిలావర్ పూర్ లో నిర్మించనున్న ఇథనాల్ పరిశ్రమను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వందలాది మంది మహిళలు కుటుంబ సమేతంగా జాతీయ రహదారిపై రోడ్లపై కూర్చొని నిరసన తెలిపారు. అదే సమయంలో స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కనిపించడం లేదంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. పరిశ్రమ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వారు నిరసన తెలుపుతుండగా ఆర్డీఓ రత్న కల్యాణి అటువైపు రావడంతో ఆమె వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో సుమారు మూడు గంటల పాటు రత్న కల్యాణి వాహనం అక్కడే నిలిపివేశారు. ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు నిరసనలు కొనసాగాయి.

# ఒవైసీ బ్రదర్స్ నిర్మాణాలను కూల్చరా?

(మొదటి పేజీ తరువాయి)

, కానీ నిర్వాసితులకు న్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ప్రజలు బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మూసీ ప్రక్షాళన చేపట్టినా దానిని పూర్తి చేసేది మాత్రం తమ బీజేపీ ప్రభుత్వమేనని వ్యాఖ్యానించారు. అయితే మూసీ ప్రక్షాళన కంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. కులగణన నివేదిక రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. వివిధ రాష్ట్రాల్లో వరుస ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తోందన్నారు. హర్యానా, మహారాష్ట్రలో బీజేపీ సర్వేలకు భిన్నంగా విజయం సాధించిందన్నారు. ఝార్ఖండ్, జమ్ము కశ్మీర్‌లలో తమకు ఓటు బ్యాంకు పెరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆయా రాష్ట్రాలలో 50 సీట్లు కూడా గెలవలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి డిమోలిషన్ మ్యాన్ అని, అంటే కూల్చివేతల మనిషి అని బూర నర్సయ్య గౌడ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ పరిస్థితి పెనం నుంచి పొయ్యి మీద పడినట్లయిందని వ్యాఖ్యానించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలలో గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి... ప్రజలను మోసం చేసిందన్నారు.

# బీఆర్ఎస్ 'గురుకుల బాట'

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

# ఆ ఇథనాల్ ఫ్యాక్టరీ తలసాని కొడుకుది


**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



దిలావర్ పూర్‌లో ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ స్థానికులు చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారి తీసింది తెలిసిందే. దీంతో కలెక్టర్ పనులను ఆపేయించారు. అయితే ఈ వ్యవహారంలో బీఆర్ఎస్, తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తుండగా.. కాంగ్రెస్ కౌంటర్‌కు దిగింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'దిలావర్‌పూర్ ఇథనాల్ పరిశ్రమ బీఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడిదే. ఇథనాల్ ఫ్యాక్టరీతో జనాల్ని ముంచాలని కేసీఆర్ చూశారు. అందుకే తలసాని కొడుకు సాయి సంస్థకు అప్పగించారు. కంపెనీకి పర్మిషన్ ఇచ్చింది కేసీఆర్, కేటీఆర్. తెలంగాణ ప్రభుత్వానికి, ఆ ఇథనాల్ కంపెనీకి సంబంధం ఏంటి? ఇథనాల్ ఫ్యాక్టరీ ఎవరిదో తేల్చుకునేందుకు బీఆర్ఎస్ నేతలు దిలావర్ పూర్‌కి రావాలి. వారితో పాటు మేమూ వస్తాం. అక్కడికి వెళ్లి తప్పెవరిదో? తేల్చుకుందాం' అని అన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీపై పూర్వపరాలు పరిశీలించాకే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని అన్నారాయన. కాగా, నిర్మల్ జిల్లా దిలావర్ పూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు నిరసనగా స్థానికులు ఆందోళనకు దిగారు. పోలీస్‌స్టేషన్ నుంచి నిర్మల్ భైంసా రహదారి వైపు నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానికుల నిరసనతో పోలీసులు భారీగా మోహరించారు. ఆందోళనలో భారీగా పాల్గొన్న మహిళలు. ఇథనాలు పరిశ్రమను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. దీంతో అధికార యంత్రాగం పనుల్ని ఆపేయించి.. చర్చలకు పిలిచింది. అదే సమయంలో.. ఈ వ్యవహారాన్ని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. గత ప్రభుత్వ హయాంలో ఈ అనుమతులు జారీ అయ్యాయని గుర్తించింది. ఫ్యాక్టరీ అనుమతులపై సమీక్షించి.. అవసరమైతే వాటిని రద్దు చేయాలని యోచిస్తోన్నట్లు సమాచారం.

# అధికారులు నిద్రపోతున్నారా?


(మొదటి పేజీ తరువాయి)




ఫుడ్ పాయిజన్‌తో గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి శైలజ మృతి చెందిన ఘటన మరువక ముందే.. నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో మరో ఫుడ్ పాయిజన్ ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. మాగనూర్ ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించడం లేదంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం పై హైకోర్టు బుధవారం విచారించింది. దీనిపై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తరచూ భోజనం వికటిస్తోందని తెలిపారు. వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు నిద్రపోతున్నారా అని హైకోర్టు సీరియస్ అయ్యింది. ఇది చాలా సీరియస్ అంశమని సీజే తెలిపారు. పిల్లలు చనిపోతే కానీ స్పందించరా అని హైకోర్టు ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం కూడా దీన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదని మండిపడింది. ఈ సంఘటనపై వారంలో కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లా కేంద్రంలో ఉండే అధికారిని సంప్రదించి వివరాలు సేకరించడానికి వారం వ్యవధి ఎందుకుని సీజే ప్రశ్నించింది. హైకోర్టు ఆదేశాలు ఇస్తేనే అధికారులు పనిచేస్తారా? అని ప్రశ్నించింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే 5 నిమిషాల్లో హాజరవుతారని తెలిపింది. అధికారులకు కూడా పిల్లలున్నారు కదా అని తెలిపింది. అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. నారాయణపేట జిల్లా మాగనూరులో ఫుట్ పాయిజన్‌కు గురైన 20 మంది విద్యార్థులు మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో ఇద్దరు మహబూబ్‌నగర్ ప్రభుత్వం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే బయట చిరుతిళ్లు తిండి తినడం వల్లనే నని ఫుడ్ పాయిజన్ అయ్యిందని మాఘనూరు అధికారుల అంటున్నారు. కాగా, బాధిత విద్యార్థులు మాట్లాడుతూ ఉడకని అన్నం, వంకాయ ఆలుగడ్డ పెట్టారని చెబుతున్నారు. వారు తాగిన నీరు కూడా సరిగా లేదని తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులు ఎవరూ బయట చిరుతిళ్లు తినలేదని అంటున్నారు. మేమందరం పాఠశాల భోజనం తినడం వల్లే అస్వస్థలకు గురయ్యామన్నారు. మరోవైపు మాగనూరు వైద్యం పొందుతున్న విద్యార్థులను కలిసేందుకు వెళుతున్న విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్కూల్ వద్ద పోలీలసు 144 సెక్షన్ ఏర్పాటు చేశారు. మాగనూరు గ్రామాన్ని పోలీసులు దిగ్భంధంలో తీసుకున్నారు. ఎవరికిని మాగనూరులోకి అనుమతించడం లేదు. మాగనూరు ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ సిక్త పట్నాయక్ సందర్శించారు. వంట గది, కూరగాయలు, వంట సామాగ్రి పరిశీలించారు. వంట చేస్తున్న సిబ్బందితో వివరాలు సేకరించారు.

# రైతులను దగా చేసినందుకు పండుగ చేస్తున్నావా..

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన విజయోత్సవాలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది పాలనలో రైతులను విజయవంతంగా దగా చేసినందుకు రైతు పండుగ అంటూ మూడు రోజుల విజయోత్సవాలు చేస్తున్నావా అని ప్రశ్నించారు. గొప్పగా చెప్పిన వరంగల్ రైతు డిక్లరేషన్‌లోని 9 హామీల్లో ఒక్కటీ అమలు చేయనందుకు పండుగ చేస్తున్నావా అని మండిపడ్డారు. రుణమాఫీ ఎగ్గొట్టి, రైతు భరోసా బోగస్ చేసి, కనీస మద్దతు ధరకు పంట కొనుగోలు చేయకుండా రైతులను ఏడ్పిస్తున్నందుకు చేస్తున్నావా అని నిలదీశారు. మీ ఏడాది దుర్మార్గ పాలనలో 563 మంది రైతులు ప్రాణాలు కోల్పోయినందుకు పండుగ చేస్తున్నావా అని మండిపడ్డారు. చెప్పింది కొండంత, చేసింది గోరంత అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టాడని.. అధికారంలోకి వచ్చాక నిండా ముంచాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని హరీశ్‌రావు ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన రైతుబంధు పథకానికి ఎగనామం పెట్టారని అన్నారు. నూటొక్క దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేస్తానని మోసం చేశారని అన్నారు. సగం మందికి మొండి చెయ్యి చూపారని విమర్శించారు. 24 గంటల నాణ్యమైన కరెంటు అందించలేక చేతులెత్తేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలకు మద్దతు ధర లేదని.. అన్ని పంటలకు బోనస్ అసలే లేదని.. పత్తి అయినా, ధాన్యం అయినా కొనుగోలు కేంద్రాలు లేవని అన్నారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తానన్న భరోసా దిక్కులేదని విమర్శించారు. ఈ ఏడాది పాటు రైతులకు మీరు చేసిన మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు రైతు పండుగ నిర్వహించడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. పైగా, ఏడాది పాలనలో రైతు సంక్షేమం కోసం 54,280 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకోవడం నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్నట్టుగా ఉందని వ్యాఖ్యానించారు. రైతు బీమా, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోళ్ల కోసం మీరు ఖర్చు చేసినా అని చెప్పిన రూ. 27,486 కోట్లు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిందని తెలిపారు. ఏ ప్రభుత్వం ఉన్నా చేయాల్సి ఉంటుందే అని చెప్పారు. కానీ, కొత్తగా తామేదో రైతులకు చేసినట్లు డబ్బా కొట్టుకోవడం రైతులను మరోసారి మోసం చేయడమే అని అన్నారు. ఇదేనా కాంగ్రెస్ మార్కు మార్పు అని ప్రశ్నించారు. మీ మేనిఫెస్టో ప్రకారం రైతులకు పడిన బాకీ రుణమాఫీ కింద దాదాపు 14,000 కోట్లు.. ఖరీఫ్ రైతు బంధు కింద 7,500 కోట్లు.. కౌలు రైతులకు మరో 3,000 కోట్లు.. రైతు కూలీలకు 1600 కోట్లు.. అన్ని పంటలకు బోనస్ సుమారు 3,000 కోట్లు అకాల వర్షాలకు గానూ పంట నష్టం సుమారు 11,700 కోట్లు (కేంద్రానికి రాష్ట్రం పంపిన రిపోర్టు).. ఇలా ఈ ఏడాది కాలంలో మొత్తం రూ. 40,800 కోట్లు రైతులకు బాకీ పడ్డారని హరీశ్‌రావు తెలిపారు. మీకు, మీ పార్టీకి రైతుల సంక్షేమం పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. రైతులకు బాకీ పడ్డ రూ. 40,800 కోట్లతో పాటు, ఈ రబీకి ఇవ్వాల్సిన రైతు భరోసా కూడా వెంటనే విడుదల చేసి పండుగ చేసుకోవాలని డిమాండ్ చేశారు.

# 'ధరణి'ని అడ్డుపెట్టుకొని భూములు కాజేశారు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాల భూమిని కాజేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. భారాస కాజేసిన భూముల వివరాలు బయటకు తీస్తామని స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'రాష్ట్ర కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవు. మంత్రివర్గ విస్తరణపై పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. పసలేని విమర్శలతో ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. అభివృద్ధి చూసి ఓర్వలేక కొందరు కాకుల్లా అరుస్తున్నారు. హైడ్రా, మూసీ విషయంలో ఆలోచన చేశాకే ముందుకు పోతున్నాం. మూసీ విషయంలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకునేందుకు రుణ సదుపాయం కల్పిస్తాం' అని భట్టి విక్రమార్క తెలిపారు.

**రైతు భరోసాపై కసరత్తు జరుగుతోంది..**

ఈమధ్య కాలంలో జరిగిన ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేరళలో, జార్ఖండ్ మంచి మెజారిటీ... మహారాష్ట్రలో కూడా పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందన్నారు. కేరళ వయనాడ్‌లో అత్యధిక మెజారిటీతో ప్రియాంక గాంధీ గెలిచారన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా చిట్ చాట్‌లో మాట్లాడారు. దేశంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలని అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కాబట్టి దేశవ్యాప్తంగా పార్లమెంట్ స్థానాల్లో మంచి మెజారిటీతో గెలిపించుకుంటున్నారన్నారు. స్థానిక ఎన్నికలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని.. త్వరలో సీఎం రేవంత్.. పీసీసీ అధ్యక్షుడు భేటీ అవుతారని చెప్పారు. ప్రతినెల ఆర్టీసీకి 400 కోట్ల రూపాయలు ప్రభుత్వం కడుతోందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గ్యాస్ రూ.500కే ఇస్తున్నామని చెప్పారు. రైతు భరోసాపై కసరత్తు జరుగుతోందని... ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా త్వరలో విధివిధానాలు ప్రిపేర్ అవుతున్నాయన్నారు.

**త్వరలో రేషన్ కార్డులు ఇస్తాం...**

2 లక్షల లోపల ఆదాయం ఉన్నవాళ్లకు త్వరలో రేషన్ కార్డులు ఇవ్వనున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఇన్నాళ్లు రేషన్ కార్డులు ఇవ్వకుండా ఇంట్లో పడుకుని ఇప్పుడు దానిపై కొందరు హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు. అసలు చిత్తశుద్ధి లేకుండా ఇన్నాళ్లు పాలించి.. ఇప్పుడు హడావుడి చేస్తున్నారన్నారు. 2లక్షలు రూపాయల రుణమాఫీ చేసి చేస్తామని చెప్పి దాన్ని అలాగే వదిలేసి... రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. మేము అధికారంలోకి రాగానే.. 18 వేల కోట్ల రూపాయలు మూడు నెలల్లో ఇచ్చామన్నారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో అందరికీ అన్ని అవకాశాలు సమానంగా ఇవ్వాలని.. కులగణన చేసి రిజర్వేషన్ అందేలా చూస్తున్నామన్నారు. కులగణనా పూర్తి అయ్యాక.. చర్చ పెడుతామని.. ఎంత శాతం అనేది క్లారిటీ వస్తుందన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టు.. ఇక్కడ రిజల్ట్స్ చూసి దేశ వ్యాప్తంగా అమలుకు డిమాండ్ చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహబూబ్ నగర్‌లో 30న రైతు సభ నిర్వహించబోతున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా విభిన్న సంస్కృతులు, ఆచారాలు ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. రీజినల్ రింగ్ రోడ్, మూసీ ప్రక్షాళన, ఇండస్ట్రియల్ క్లస్టర్స్, మిడిల్ క్లాస్ వారికి ఇల్లు విషయంలో కూడా మంచి ప్లానింగ్‌తో ముందుకు వెళ్తున్నామన్నారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు, హెచ్ఐజీ, ఎల్ఐజీ, ఎంఐజీ మేము పక్కా ప్రణాళికలతో ఉన్నామన్నారు. ఏఐ లాంటి టెక్నాలజీతో అభివృద్ధితో ముందుకు వెళ్లేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అద్భుతమైన ఆలోచనలు, ప్రణాళికలతో అభివృద్ధి, సంక్షేమం వైపు మేము అడుగులు వేస్తున్నామని స్పష్టం చేశారు.





ప్రజాభూమి



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత...

## ఒకరి రిమాండ్

**ప్రజా భూమి ప్రతినిధి ఇల్లంతకుంట:**

నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు ఉదయం అందజా 12:30 సమయం లో బెజ్జంకి మండలం లోని గాగిలాపూర్ గ్రామం శివారు లో గల వాగు నుండి ఇల్లంతకుంట మండలం లోని రేపాక గ్రామం నకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది.పట్టుబడిన నిందితుని వివరాలు.కనగాండ్ల రంజిత్. తండ్రి పేరు కనుకయ్య ,26 సంవత్సరాలుఈ గ్రామానికి చెందిన ముత్తన్నపేట గ్రామం, బెజ్జంకి మండలం స్వాధీన పరుచుకున్న వాహనాల వివరాలు ఇసుకతో కూడిన ట్రాక్టర్ అక్రమంగా ఇసుకను తరలించిన ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది.అక్రమంగా తరలించిన వ్యక్తిని రిమాండ్ చెయ్యడం జరిగింది

# అయ్యప్ప దేవాలయం లో మాలాధారణలు



**ప్రజా భూమి ప్రతినిధి చొప్పదండి:**

పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అయ్యప్ప భక్తులకు మాలాధారణలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా నేడు కరీంనగర్ మరియు చొప్పదండి కి చెందిన పలువురు భక్తులు అయ్యప్ప స్వామి దీక్షలను ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ చరణాచార్యులు చే మాలధారణ తీసుకోవడం జరిగిందన్నారు. మాలాధారణ వేసుకునే భక్తులందరికి ఈ సంవత్సరం నుండి అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎలిగేటి రాములు, బత్తిని ప్రశాంత్ భక్తులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పీఎం విశ్వకర్మ అందించాలి

**ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రజా భూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల:**



అర్హులకు నిబంధనల ప్రకారం పీఎం విశ్వకర్మ అందించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఎంపీడీఓలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు.ఆన్లైన్ లో దరఖాస్తు చేసిన వారి అప్లికేషన్, డిక్లరేషన్, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు ఇతర వివరాల ప్రింట్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జీఎం ఇండస్ట్రీస్ కు పంపించాలని ఆదేశించారు. దరఖాస్తుల స్క్రూటినీ, ఇతర అంశాలు ఆన్లైన్ లో నమోదు చేసే విషయమై ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ఆయా శాఖల అధికారులను సంప్రదించాలని సూచించారు.

**మండలాలు.. మున్సిపాలిటీల వారీగా దరఖాస్తులు..**

సిరిసిల్ల మున్సిపాలిటీలో 101, వేములవాడ మున్సిపాలిటీ లో 72, బోయినపల్లి మండలం లో 178, చందుర్తి మండలంలో 232, ఇల్లంతకుంట మండలంలో 667, గంభీరావుపేట మండలంలో 185, కోనరావుపేట మండలంలో 347, ముస్తాబాద్ మండలంలో 166, రుద్రంగి మండలంలో 61, తంగళ్లపల్లి మండలంలో 372, వీర్నపల్లి మండలంలో 168, వేములవాడ రూరల్ మండలం 38, వేములవాడ అర్బన్ మండలం 237, ఎల్లారెడ్డిపేట మండలం నుంచి 274 దరఖాస్తులు ఆన్లైన్ అయ్యాయి. ఇక్కడ డీఆర్డీఓ శేషాద్రి, ఇండస్ట్రీస్ ఏడీ భారతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, ఎల్డీఎం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ కు విజ్ఞప్తి

**అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘంఅధ్యక్షులు మాజీ పోలాస నరేందర్,మాజీ**

**ప్రజా భూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల :**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పది జిల్లాలలో నిర్వహించిన బీసీ కమీషన్ బహిరంగ విచారణలో బీసీ ల స్థితి గతుల గురించి రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలలో బహిరంగ విచారణ చేపట్టడం జరిగింది.బీసీ కమీషన్ చేపట్టిన బహిరంగ విచారణలో వివిధ బీసీ కుల సంఘాలు వారి వృత్తులలో ఏర్పడుచున్న ఇబ్బందుల గురించి మరియు.ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా,విద్య పరంగా,ఉపాధి పరంగా ఎదుర్కొంటున్న రకరకాల ఇబ్బందులను బీసీ సంఘాల ద్వార రాష్ట్ర బీసీ కమీషన్ చెర్మెన్ శ్రీ!!గౌ!! గోపిషెట్టి నిరంజన్ కి పలు వినతిపత్రాలు.సమర్పించినారు.ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిర్వహించిన బహిరంగ విచారణలో వివిధ బీసీ కుల సంఘాల నేతల ద్వార వచ్చిన వినతి పత్రాలను పరిశీలించి వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కమీషన్ నివేదిక సమర్పించనున్నట్లుగా దిన పత్రికల ద్వార తెలిసింది.బీసీ కమీషన్ తరుపున ప్రభుత్వానికి నివేధించనున్న ప్రతిపాదనలో ,పూర్వం నుండి వస్తున్న బీసీ కులవృత్తులు అంతరించిపోకుండ ,బీసీ కులవృత్తుల పైననే నేటికీ జీవనాన్ని సాగిస్తున్న బీసీ కుల వృత్తులను కాపాడుటకై,బీసీలకు జీవనోపాధి యధావిధిగా కల్పించుటకు గాను, బీసీ కులాలకు కుల వృత్తుల సంక్షేమం కొరకు ఆర్థిక కార్పొరేషన్ లను ఏర్పాటు చేయాలని,ఆర్థిక కార్పొరేషన్ లకు అధిక మొత్తం లో నిధులు కేటాయించుట కొరకు ప్రభుత్వానికి సిఫారసు చేయగలరని గౌరవ బీసీ కమీషన్ చైర్మన్ ని మరియు గౌరవ సభ్యులను కోరుచున్నాను.బీసీ జనాభా ప్రాతిపదికపై రాజకీయంగా,విద్య పరంగా,ఉపాధి పరంగా, రిజర్వేషన్లను కల్పించాలని, బీసీ బాలుర,బాలికల సంక్షేమ హాస్టళ్ల లో పూర్తి స్థాయి వసతులతో సౌకర్యాలను కల్పించాలని,విద్య పరంగా కూడ అన్ని సౌకర్యాలు కల్పించాలని ,బీసీ కమీషన్ ద్వార రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను. మరొక ముఖ్య విషయం తమ బీసీ కమీషన్ దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా,రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులానికి బదులుగా కాలం నెంబర్ 75,76,77,78,79, కాలాలలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కుల వృత్తులను పేర్కొన్నారు. కులవృత్తుల బదులుగా విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులం ఏర్పాటు చేయగలరని మీ ద్వార ప్రభుత్వాన్ని కోరుచున్నాను. తమ బీసీ కమీషన్ కు వివిధ బీసీ కుల సంఘాలు సమర్పించిన వినతి పత్రాలన్నిటికి పరిష్కారమార్గాలు చూపిస్తారని ఆశిస్తున్నాను.

# ఉన్నతాధికారులను వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్ దే

**ప్రజా పాలనలో పార్టీలకు తావులేదు**
**టీపీసీసీ కో-ఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్**

**ప్రజా భూమి ప్రతినిధిరాజన్న సిరిసిల్ల:**



ఉన్నతాధికారులను కార్యకర్తల వాడుకున్న చరిత్ర కేటీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిదేనని, ప్రజా పాలనలో పార్టీలకు తావు లేకుండా అధికారులు నిస్వార్థంగా సేవలందిస్తున్నారని టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ అన్నారు. బుదవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ జిల్లాస్థాయి అధికారులపై అసభ్యంగా మాట్లాడిన తీరును తప్పుపట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారులు కండువా వేసుకున్న కార్యకర్తల పని చేయించుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు వచ్చాక ప్రజా పాలన కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని, దీనిని జీర్ణించుకోలేక కేటీఆర్ రేవంత్ రెడ్డిపై అసభ్య పదజాలంతో విమర్శిస్తున్నాడని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్లకు నూలు డిపో తెలేదుగాని, వేములవాడలో ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించడం సిగ్గుచేటన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఇక్కడి రైతులు, కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో రైతులు, చేనేత కార్మికులు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సంగీతం శ్రీనివాస్ హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపు రాజకీయాలకు భయపడే వాళ్ళం కాదు కేటీఆర్

**మీరు మంచోళ్ళు కాదనే ప్రజలు మార్పు కోరుకున్నారు.**
**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ**

**ప్రజా భూమి ప్రతినిధి తంగళ్ళపల్లి :**




మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు పది సంత్సరాలు ప్రతిపక్షంలో ఉండి మీతో కొట్లాడినోళ్ళం.. మీ తాటాకు చప్పుళ్లకు బయపడుతమాపదేండ్ల మీ పాపాల పాలనను కడుగుతున్నాం..ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నాంఅధికారులు, పోలీసులపై అజమాయిషీ చెలాయుస్థమని.. వాళ్ళను కూడా తిడ్డడం హేయమైన చర్యలగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి చేసినట్లు ఇక్కడ కూడా చేస్తమన్నట్లు కనిపిస్తుంది..కేటీఆర్ మాటలుఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా కేటీఆర్..ఇక్కడ సంపద దోచుకొని రూ.5వేల కోట్లను దోచుకున్నడు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నీడను కూడా తాకలేరు.. మీ తాటాకు చప్పుళ్లకు భయపడే వాళ్ళం కాదు కాంగ్రెస్ కార్యకర్తలంమండల కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు కామెంట్స్.అధికారం కోల్పోయి.. మతిభ్రమించి మాట్లాడుతున్నడు కేటీఆర్.కాంగ్రెస్ పాలనలో ప్రజలు బాగుపడుతుంటే..ప్రజలపై, అధికారులపై అక్కస్సు కక్కుతున్నాడు కేటీఆర్కనీసం జ్ఞానం లేకుండా, బాధ్యతాయుతమైన హోదాలో ఉండి ఒక ఐఏఎస్ అధికారిని తిట్టడం సిగ్గుచేటుబెదరింపు రాజకీయాలు బంజేయు కేటీఆర్.. నీ లాంటి హేమాహేమీలనే ఉరికించిన చరిత్ర మాది. గతంలో మీ ప్రభుత్వంలో బెదరింపులు,కబ్జాలు చేసారో అందరికీ తెలియదా... మీ అనుమాయులకు దోచిపెట్టింది నిజం కాదాగొప్పగా చెప్పుకోవడనికి ఏం సాధించారు...ఇసుక,ల్యాండ్,చేనేత రంగంలో రూ.5 వేల కోట్లను దోచుకొని జెన్వాడ పామ్ హౌజ్ ను కట్టుకున్నావుఏ రంగాన్ని ఆదుకున్నారు..మీరు చేసిన తప్పులను మా పై నెట్టే ప్రయత్నం చేస్తూనారు ప్రజలకు ఎలాగ అండగా ఉండాలి...అభివృద్ధి ఎలా చేయాలని చూస్తున్నాం... బొచ్చు పీకే పనులు మీరు చేశారుకేసుల భయంతోనే మీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తున్నట్లు కనిపిస్తుందిఏ రోజు ప్రజల మధ్యకు రాలేదు..నీ దగ్గరికి వస్తానన్న వారిని రానివ్వలె.ఇప్పుడు ప్రజలు గుర్తుకు వస్తున్నారా?ప్రజలు మార్పు కోరుకొని మిమ్మల్ని పక్కకు పెట్టారు..ఇంకా సిగ్గులేదుమీ పరిపాలనలో ప్రజల పక్షాన కొట్లడిన మమ్మల్ని స్టేషన్లో బంధించి కేసులు పెట్టిన చరిత్ర మీది మీ ప్రభుత్వ హాయంలో నీ pa మల్లారెడ్డి ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్ట చేసుకున్నాడుప్రజలకు అన్ని విధాల అధికారులు అండగా ఉంటే చూస్తూ సహించక పోవడం సిగ్గుచేటు .త 10 సంవత్సరాలనుండి అధికారులందరూ మీ వద్ద పనిచేసిన వారే ..ఇప్పుడు సాధారణ పౌరులు కూడా ఎవ్వరికి వారు దరఖాస్తులు తీసుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఇస్తున్నరు.జిల్లా కలెక్టర్ల మీద ,పోలీసుల మీద విరుచుకు పడడం ఆజామాషి చలాయించడం సిగ్గుచేటు.ప్రజల తరపున కొట్లాడండి స్వాగతిస్తం.. అలా కాదని బెదిరింపు రాజకీయాలు చేస్తే సహించంనేరెళ్ల ఘటన లో సగం మందికి న్యాయం చేశామని చెప్పాడా. సిగ్గుచేటు...అన్యాయం చేసిందే మీరన్న సంగతి మరిచారా

**లగచర్లలో కొట్టినట్టు..బెదిరించి నట్టు ఇక్కడ చేస్తామంటే తరిమీ కొడుతం..**

ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,సీనియర్ నాయకులు లింగాల భూపతి, పూర్మాని లింగా రెడ్డి, రాజశేఖర్, మార్కెట్ డైరెక్టర్లు కళ్లేపల్లి తిరుపతి రెడ్డి, పొన్నాల పరుశురాం,ఆరెపల్లి బాలు,మండల నాయకులు శ్రీకాంత్ గౌడ్, బైరి నేని రాము,మునిగాలా రాజు,కోలా శంకర్, కొత్త రవి,ఎగుర్ల ప్రశాంత్,గుగ్గిళ్ళ భరత్ గౌడ్ , చిలుక శ్రీను, చందు, తదితరులు ఉన్నారు.



# గల్ఫ్ కార్మిక మృతుల కుటుంబాలకు సర్కారు అండ

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**ప్రజాభూమి ప్రతినిధి,గంగాధర:**

గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన సందరగిరి రమేష్ దుబాయ్ లోని అబుదాబి లో పనిచేస్తూ గుండెపోటుతో అక్కడే మృతి చెందడంతో వారి కుటుంబం భార్య ఇద్దరు పిల్లలు దిక్కులేని వారయ్యారు. వారిది పేద కుటుంబం అవడంతో స్థానిక నాయకుల చోరవతో విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే సత్యం బాధిత కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ. 5 లక్షల పరిహారం మంజూరు చేయించారు.శనివారం కరీంనగర్ లోని ఆయన నివాసంలో మంజూరి పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి, అనివార్య కారణాలతో అక్కడే మృతి చెందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్నారై పాలసీని అమలు చేస్తామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురుమల్ల మనోహర్, దొమకొండ మహేష్,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మ్యాక వినోద్, సురేష్, కార్తిక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# చెకుముకి టాలెంట్ టెస్ట్ కి వీణాదరి విద్యార్థులు ఎంపిక

**ప్రజా భూమి ప్రతినిధిచొప్పదండి:**

మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో బుధవారం రోజున జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో వీణాదరి పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని, జి సాహితి మరియు 9వ తరగతి విద్యార్థి ఎం. మనితేజలు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అలాగే వ్యాసరచన పోటీలో 9వ తరగతి విద్యార్థి కూన సాత్విక్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ పుష్పగుచ్చముతో అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం ప్రణాళిక బద్ధంగా నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

**ప్రజా భూమి ప్రతినిధికి ఇల్లంతకుంట :**

మండల పిఆర్టి యూ అధ్యక్షుడు తూంకుంట మోహన్ రెడ్డి, మండల సీనియర్ పాత్రికేయుడు, ఉమ్మడి ప్రెస్ క్షబ్ అధ్యక్షుడు తూంకుంట శ్రీనివాస్ రెడ్డి ల సోదరుడు తూంకుంట దుర్గారెడ్డి గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా బుధవారం మానకొండూర్ మాజీ శాసన సభ్యుడు డాక్టర్ రసమయి బాలకిషన్ వారి కుటుంబాన్ని పరమార్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మేన్ సిద్ధం వేణు ,బియర్ ఎస్ పార్టీ ఇల్లంతకుంట,బెజ్జెంకి మండలాల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,మహిపాల్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటి చైర్మేన్,వేణు రావు ,ఇల్లంతకుంట మాజి ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య,మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజి ఉపాధ్యక్షుడు & అనంతారం గ్రామ మాజి సర్పంచ్ బొల్లం వెంకటేశం,మండల ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు సాధుల్,మాజీ కోప్సన్ సభ్యుడు సలీం,బియర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రఘు,నాయకులు సత్తిరెడ్డి,బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా హరీష్

**ప్రజా భూమి ప్రతినిధి రామడుగు:**



రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వన్నారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ని నియమించినట్టు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన హరీష్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఈ సందర్భంగా హరీష్ కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ అగ్రనేతలను దూషిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టింగులు

**బీజేపీ మండల నేతపై యువజన కాంగ్రెస్ ఫిర్యాదు**
**కేసు నమోదు చేసిన ఎల్ ఎం డి ఎస్ఐ వివేక్**

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను తూలనాడుతూ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్టింగ్ లు పెట్టిన తిమ్మాపూర్ మండలానికి చెందిన బీజేపీ మండల మాజీ అధ్యక్షునిపై బుధవారం ఎల్ ఎం డి పోలీసులు కేసు నమోదు చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టిన కుల గణనను వ్యతిరేకించడమే కాకుండా కుల గణనకు మద్దతు తెలిపిన పార్లమెంట్ లో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీని కించపర్చే విధంగా బూతులు తిడుతూ సదరు బీజేపీ నేత సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను,రాష్ట్ర నేతలను దూషించిన బీజేపీ నేతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ యువజన కాంగ్రెస్ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చెన్నబోయిన రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి రమేశ్, ఆశిక్ పాషా, మాచర్ల అంజయ్య, మెరుగు మోహన్, వరాల అనిల్ ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఎల్ ఎం డి ఎస్ఐ వివేక్ కేసు నమోదు చేసుకున్నామని తెలిపారు.




## పార్థీవ దేహానికి బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుల నివాళులు

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో బుధవారం రోజున తెలంగాణ ఉద్యమకారులు బీ ఆర్ ఎస్ పార్టీ సినియర్ నాయకులు దికొండ రామ కృష్ణ పార్తివదేహానికి నివాళులు అర్పించిన బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉల్లాంగుల ఏకానందం, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి మరియు గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, అనంతరం మృతి చెందిన కుటుంబసభ్యులకు ఉల్లాంగుల ఏకానందం 5000/ రూపాయలు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి 5000/ రూపాయలు మరియు మొగిలిపాలెం మాజీ ఎంపీటీసీ పాశం తిలక్ ప్రియా అశోక్ రెడ్డి 5000/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కలెక్టర్ కి దొర అనే అహంకారం తో మాట్లాడిన కేటీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్**

**ప్రజా భూమి ప్రతినిధి గంభీరావుపేట:**



మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కాంగ్రెస్ నాయకులతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. హమీద్ మాట్లాడుతూ.అధికారం కోల్పోగానే కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయాడు అనే ఎద్దేవా చేశారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ వస్తుంది అది ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అని, రైతులకు తగిన న్యాయం చేస్తూ రెండు లక్షల వరకు రుణమాఫీ చేశాం రెండు లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంది,గతంలో ఎన్నడు లేనివిధంగా కాలేశ్వరం నీళ్లు లేకుండా భారతదేశంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది అన్నారు వడ్ల కొనుగోలు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం అన్నారు. జిల్లా కలెక్టర్ ఎంతో చిత్తశుద్ధితో నిత్యం ప్రజలతో మమేకమైతు ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారు వారిని దూషించడం కేటీఆర్ కు తగదు అని, మీ అయ్య కాళ్లు మొక్కితేనే మంచి కలెక్టర్ అవుతారా? లేకపోతే కాంగ్రెస్ కార్యకర్త అవుతారా మతి భ్రమించి మాట్లాడడం ఇకనైనా మానుకోవాలని కేటీఆర్ ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, విట్టల్ నాయక్, అజాం, కొత్తపల్లి రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్, ప్రసాద్ రావు, అక్కపల్లి బాలయ్య, లచ్చయ్య, నల్ల రాజకుమారు, బంగ్లా రాజు గౌడ్, జంగం రాజు, ప్రవీణ్, లక్కం బాబు, మాడుగుల మల్లయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అహంకారం మాటలతో అధికారం కోల్పోయారు

- కలెక్టర్ కి దొర అనే అహంకారం తో మాట్లాడిన కేటీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి....
- ప్రజలని నమ్మించి 10 సంవత్సరాలు మోసం చేసిన కేటీఆర్
- మానకొండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసులవెంకటి



**ప్రజా భూమి ప్రతినిధి ఇల్లంతకుంట :**

అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని,అధికారులను అడ్డం పెట్టుకొని మీ దొరల పోలీసులు కనీసం విచారణ చేయకుండా జైలుకు పంపించిన దొంగవి నువ్వు,నీ 10 సంవత్సరాల పాలనలో ఎంత మందిని బలి చేశారో అని సోయ్యి ఉందా నీకు కేటీఆర్ నిన్ను జైలుకి పంపితే నువ్వు ఏదో సింపతి కొడ్తా అని చూస్తున్నావ్ కానీ నిన్ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.నీ పాలన లో మీ నాయకులు అత్యాచారలు చేసినవి మరిచితివా దొర..?నీకు మీ నాయకులకు సిగ్గుండాలి , ఇలాంటి దొంగలా.గౌరవ మన జిల్లా కలెక్టర్ పై మాట్లాడడం సిగ్గు చేటు...దొరజిల్లాలో పోలీసు బందోబస్తు లేనిది అడుగు పెట్టలేక ప్రతిపక్ష నాయకులను అర్థరాత్రి అరెస్టులు చేసి తెల్లరితే కానీ జిల్లాలో అడుగు పెట్టె దమ్ము లేని ఈ సైకో రావు మాట్లాడమా. మానకొండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసులవెంకటివిజయనగర దొరలా? విసునూరు దొరలనుకుంటున్నారా?అధికారులను పాలేర్లుగా, పాలేర్లను బానిసలుగా, బానిసలను సాధు జంతువులుగా చూస్తున్నారా?ఒకరో ఇద్దరో మీ కాళ్ళు మొక్కినంత మాత్రానా? అందరు మీ పనోళ్ళు అనుకుంటున్నారా? అయ్యా బంటి ఒకసారి చూడు ... దొరతనాన్ని, ఘడీలను బద్దలు కొట్టి, బద్దలు బాసింగాలు చేసి బడితే పట్టిన తెలంగాణ పౌరుషాల గడ్డ ఇది మరిచిపోయావా? నిజాం సర్కారోన్ని నడ్డి విరిచిన నాయకత్వం మాది. కుటిల బుద్ధి, కుట్ర వాయితనముతో మళ్ళీ దొరల రాజ్య స్థాపనకు నీ అయ్యా, నువ్వు, నీ కుటుంబం ప్రయత్నాలను పసిగట్టి ఇంటికి సాగనంపితే. ఇదా మీ సంకుచిత బుద్ధి కావాలనే పరుష పదజాలంతో అధికారులను నువ్వే ఇట్లాంటే నీ పాలేర్లు, బానిసలు, సాదు జంతువులు ఏం గౌరవం ఇస్తారు. పిచ్చెక్కిన కుక్కల్లాగా పచ్చి బూతులతో రెచ్చిపోతున్నారు.. చర్యలు తీసుకుంటే ప్రశ్నించే గొంతులు అని పెడబొబ్బలు పెడుతున్నారు. ప్రశ్నించడం అంటే బూతులు తిట్టడమా ? తిట్టించడమా ? కృత్రిమ సమస్యలను సృష్టించడమా ? ఎన్నో ఉన్నత సదువులు చదివి పరిపాలన దక్షతను నేర్చి ప్రజలకు జవాబుదారునిగా ఉంటున్న అధికారులు నీకు ఎలా కనిపిస్తున్నారు.బిడిబిచ్చం , కల్లు ఉద్దెర బాపతుగాళ్ళు నేడు వేల కోట్లు ఎలా సంపాదించారు. అంతగా ఎవడు బిచ్చం వేసిండు. మీ కపట నాటకం, వికట బుద్ధి త్వరలోనే ప్రజలు గ్రహిస్తారు. నీచపు మీ రాజకీయాన్ని నిలువెత్తు గోతిని తవ్వి బొందపెడుతారు జాగ్రత్త

## కాట్నపల్లిలో డయాబెటిస్ శిబిరం

**ప్రజా భూమి ప్రతినిధి చొప్పదండి:**

లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో డయాబెటిస్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 105 మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. 25 మందికి డయాబెటిస్ నిర్ధారణ అయింది. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రోగ్రాం చైర్మన్ లయన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి రాజేష్ పవార్, గాజంగి రాములు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.







## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రతిబింబించేలా దీక్షదివస్

**దండుగా కదులుదాం దీక్షా దివస్ ను సక్సెస్ చేద్దాం**
**సుంకె రవిశంకర్ మాజీ శాసన సభ్యులు చొప్పదండి నియోజకవర్గం**

**ప్రజా భూమి ప్రతినిధి చొప్పదండి:**

ఈనెల కరీంనగర్ అల్గునూర్ లో 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని, చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం బూరుగుపల్లి బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో దీక్షా దివస్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ 2009 నవంబరు 26న దీక్ష చేసేందుకు కేసీఆర్ కరీంనగర్‌కు వచ్చారన్నారు.ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని, ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్థ పాలన చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ నామస్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మీటింగ్ జరుగడం లేదని, రేవంత్‌రెడ్డి ప్రతి సభలో కేసీఆర్ స్మరణనే చేయడం తప్ప ఆయన ఏమి చేస్తాడో చెప్పడం లేదని విమర్శించారు. దీక్షా దివస్‌ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




Shri Balaji Diagnostics
DEPARTMENT OF HISTOPATHOLOGY

| | | | |
|---|---|---|---|
| VISIT No. | : 20241120/10 | | |
| Patient Name | : K.MAHENDER | Age: 40 Yrs | Sex: MALE |
| Referred By | : DR K G RAJA RAM | Collected On: 20/11/2024 | |
| Referred From | : HYDERABAD KIDNEY CENTRE | Received On: 20/11/2024 | |
| Specimen | : TISSUE | Reported On: 22/11/2024 | |

Renal biopsy LM+IF
H24- 1356
Brief Clinical History:
40 years old male, Suspected RPGN/Diabetic nephropathy.
Type 2 diabetes mellitus since 10 years, dialysis dependent renal failure, serum creatinine : 1.5 in march 2024 present 12.0mg/dl.
Specimen: Kidney(needle) biopsy
Gross Pathology:
2. Received, single linear gray white core, in Michel's media, measuring 1.2cm in length. All tissue processed for Immunofluorescence study.
Microscopic Description:
Serial sections and stains (H&E, PAS, Methanamine Silver & Masson Trichrome) studied show core of renal subcapsular cortex with adjoining long medulla up to 08 glomeruli and a large artery at the corticomedullary junction of the biopsy.
Glomeruli: 06 glomeruli are globally sclerosed with associated hyalinosis lesions in many. other glomeruli near the artery show mildly thickened basement membranes ,mild PAS positive mesangial widening and large segments of sclerosis attached to Bowman capsule. There is no evidence of significant increase in cellularity, Kimmelstiel-Wilson lesions or crescents.
Tubules: Tubular atrophy is seen over 70% of the cortex sampled.
Contd.........

## కిడ్నీ దాతల కోసం ఎదురుచూపు

**రెండు కిడ్నీలు చెడిపోయి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న కదిరే మహేందర్**
**కాపాడండి అంటూ చిన్నారుల మరియు కుటుంబ సభ్యుల అభ్యర్థన**

**ప్రజా భూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కదిరే మహేందర్ ని కిడ్నీ వ్యాధి రూపంలో విధి వెక్కిరించింది. నిత్యం రేక్కడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడి దాతల సహాయం కోసం ఎదురుచూస్తూ రోదిస్తుంది. గత ఐదు రోజుల క్రితం అనారోగ్య కారణంగా కాళ్లు వాపులు రావడంతో వెంటనే హైదరాబాద్ ఆసుపత్రికి తీసుకవెళ్లడంతో ఆరోగ్య పరీక్షల అనంతరం మెడికల్ రిపోర్ట్ లో రెండు కిడ్నీలు (ఫెయిల్యూర్) పాడయ్యాయని, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ ఖచ్చితంగా (కిడ్నీ మార్పిడి) చేయాలని వైద్యులు తెలిపారు. కిడ్నీ దాతల కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూస్తూన్నారు. దయచేసి కిడ్నీ దాతలు ఎవరైనా ఉంటే తక్షణమే స్పందించగలరని 4 అలాగే కిడ్నీ (డోనర్) దాత దొరికే వరకు ఈ మెసేజ్ ఫార్వర్డ్ చేయగలరని మీ యొక్క స్టేటస్ లలో ఇతర గ్రూపులలో పంపగలరని మా యొక్క విన్నపం. ప్రస్తుతం వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి, అలాగే కిడ్నీ మార్పిడి దాదాపు 30 లక్షల ఖర్చుతో కూడుకున్న వైద్యం. దాతలు ఎవరైనా వుంటే మానవత దృక్పథంతో మీవంతు సహాయం అందించి క్రింది నెంబర్ లకి గూగుల్పే లేదా ఫోన్ పే

7794962176 (మహేందర్)
9550690002 (మహిపాల్)
7337511735 (మహేష్)
8019690615 9948707202
చేయగలరని మనవి.
బ్యాంక్ డీటెయిల్స్
మహేందర్ కదిరే
A/c నంబర్.20331664274
బ్యాంక్ పేరు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Branch: Vemulawada
బ్రాంచ్ కోడ్: 17241
IFSC:SBIN0017241

దయచేసి పెద్ద మనసుతో, ఎలాగైనా, కాపాడాలని భార్య (సంధ్య) దేవలక్ష్మి, కొడుకు ముఖేష్, కూతురు మను, మరియు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.మీ సహాయం కోసం ఎదురుచూస్తున్న కదిరే మహేందర్




## మాభూమి పాదయాత్రను విజయవంతం చేయాలి

**స్థానిక సంస్థల్లో పోటీ చేస్తాం**

**విద్య వైద్యం ఉపాధి ఇల్లు భూమి 5 గ్యారంటీలను అమలు చేయడానికి భారీ పోరాటానికి సిద్ధం**
**ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్**

**ప్రజాభూమి ప్రతినిధి,కరీంనగర్:**

ప్రజా సమస్యల పరిష్కరించడానికి 2025 జనవరి 5వ తారీకు న అదిలాబాద్ జిల్లాలో ప్రారంభమయ్యే మాభూమి పాదయాత్రను విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాభూమి పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈ బీసీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు.ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరికీ విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి అని ఐదు డిమాండ్లను పరిష్కరించడానికి రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లకు, ఎమ్మార్వోలకు వినతి పత్రాలు ఇవ్వడం. స్పందన రానందున భారీ జిల్లా,మండల ధర్నాలు చేపడుతున్నట్లు తెలిపారు. అయినా స్పందన రాకపోతే రిలే, ఆమర నిరాహార దీక్షలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. జనవరిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. పార్టీ సంస్థగత నిర్మాణం కోసం కార్యకర్తల ముఖ్య సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిలువేలు శ్రీకాంత్, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాళ్ళ నరేష్, సిరిసిల్ల బాబు, జగిత్యాల శివ, పెద్దపల్లి గణేష్.ఉపాధ్యక్షుడు రవీందర్, బాబు, రాజేంద్రప్రసాద్, రాకేష్ , పరమేశ్వరి కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజా భూమి ప్రతినిధి గంభీరావుపేట :**

మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. దోసల చంద్రం మాట్లాడుతూ డిసెంబర్ 1 2024 హైదరాబాద్ ఫేరేడు గ్రౌండ్స్ లో జరిగే సభ విజయవంతం చేయాలని మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకండి రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవద్దు మన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించుదాం బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే మాలల ఆత్మగౌరవాన్ని కాపాడుకునే ఉద్యమంలో భాగస్వామ్యం అవుదాం. 1 ఆగస్టు 2024న సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చింది దక్షిణ భారతదేశంలో దళితుల ఓట్లను రెండు భాగాలుగా చీల్చి అధికారంలోకి రావడం కోసం బిజెపి కుట్ల చేసి వర్గీకరణ చేసింది అంతేకాదు నిత్యం బిజెపి ఆర్ఎస్ఎస్ చెప్తున్నట్లుగా బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తొలగించాలని కుట్రలో భాగంగానే సుప్రీంకోర్టు తీర్పులో క్రిమిలేయర్ కూడా చేర్చారు మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా ఆర్థిక అసమానతల పేరిట తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను క్రిమిలేయరు పెట్టలేదు కానీ 3000 వేల సంవత్సరాల నుంచి కుల వివక్ష అంటరానితనం అనుభవిస్తున్న



దళితులకు మాత్రం అమలు చేయాలని అంటున్నారు.ఉద్యోగులు విద్యార్థులు కర్షకులు కార్మికులు మహిళలు మేధావులు న్యాయవాదులు డాక్టర్లు ఇంజనీర్లు జర్నలిస్టులు వ్యాపారవేత్తలు రండి కదలిరండి మేల్కోండి కదం తొక్కండి దళితులు సామాజిక ఆర్థిక స్వేచ్ఛ సమానత్వంతో ప్రతి ఒక్కరు జీవించాలని అనుక్షణం తపించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందుకే భారతదేశంలో ఉన్న 1267 షెడ్యూల్ కులాలను ఒక జాబితాలో సమూహంగా చేర్చి ఇతరులతో సమానంగా జీవించే స్థాయిని కల్పించారు అందరితో సమానంగా జీవించాలంటే ముందుగా కుల వివక్ష అంటరానితనాన్ని అంతం చేయాలని అంబేద్కర్ భావించారు అందుకే విద్య ఉద్యోగ ఉపాధి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో 15% రిజర్వేషన్ల హక్కును కల్పిస్తూ భారత రాజ్యాంగంలో పొందుపరిచారు ఈ నేపథ్యంలో వచ్చిన రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో 75 ఏళ్లుగా పాలకులు విఫలమవుతూనే ఉన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును జాతీయస్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి బి.ఎస్.పి (మాయావతి )లోక్ జనశక్తి ( కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్) ఏ ఎస్ పీ (చంద్రశేఖర్ ఆజాద్) ఆర్ పి ఐ (రాందాస్ అత్వాలే) సమాజ్ వాదీ పార్టీ (అఖిలేష్ యాదవ్) వంచిత్ బహుజన్ అగాడి (ప్రకాష్ అంబేద్కర్) వి సి కె పార్టీ (ఎంపీ తిరుమల వలన్) ఇలా దేశంలో అత్యధిక రాజకీయ పార్టీలు వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్ వంటి ఉద్యమాలను చేపట్టాయి రాజ్యాంగ వ్యతిరేకమైన సుప్రీంకోర్టు తీర్పును అత్యధిక రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఆర్డినెన్స్ 341 ఆర్టికల్ రాజ్యాంగ నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని సుప్రీంకోర్టు ఆర్డినెన్స్ ను కోట్టి వేసింది . గడ్డం వెంకటస్వామి కాక పివి రావు ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆవుల బాలనాదం ప్రేమ్ కుమార్ తదితర ప్రముఖ నాయకుల స్ఫూర్తితో ముందుకు పోదాం మన శక్తిని నిరూపిద్దాం రాజాదికారం కోసం పోరాటం చేద్దామని మాలల సింహగర్జనకు లక్షలాది బాల బాల అనుబంధ కులాలు తరలిరావాలని జయప్రదం చేయాలని ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. సీనియర్ నాయకులు జేల్లా బూదయ్య దోసల వెంకటరాజం భార ధనరాజ్ దోసల శంకర్ జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు దోసల కార్తీక్ బరిగెల అభిలాష్ తోడటి సుదర్శన్ తుమ్మల రమేష్ పాటీ నితిన్ బంటు ప్రసాద్ గాదం పాపయ్య తదితరులు పాల్గొన్నారు



## సంవిధాన్ దివాస్ సభలో సిరిసిల్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భాను

**ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్:**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ హైదరాబాద్ లోని గాంధీభవన్లో ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన్ దివాస్ సభలో సిరిసిల్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భానుకుమార్ పాల్గొన్నారు. అనంతరం జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరిని సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక మెంబర్ షిప్ లు చేయవలసిందిగా నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.



## రెడ్డి ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ తిరుపతి రెడ్డికి ఘన సన్మానం

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**

హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డిని చిగురుమామిడి రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక సంగం గౌరవ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డిల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన కంది తిరుపతి రెడ్డికి రావడం హర్షనీయమని,చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టే కార్యక్రమంలో పాల్గొని రెడ్డి సంఘ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంపత్ రెడ్డిలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఐక్యవేదిక ఉపాధ్యక్షులు సంధి రాజిరెడ్డి,జంగా రాజిరెడ్డి,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,శ్యామకూర సంపత్ రెడ్డి,పాల్గొన్నారు



## కేరళ రాష్ట్రం చేరుకున్న కరీంనగర్ పాదయాత్ర బృందం

**ప్రజాభూమి ప్రతినిధి,కరీంనగర్ :**

కరీంనగర్ నుండి శబరిమలై మహాపాదయాత్ర లో భాగంగా గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో 44 రోజులుగా పాదయాత్ర నిర్వహిస్తూ కేరళ రాష్ట్రం చేరుకున్న కరీంనగర్, వేములవాడ, జగిత్యాల్, మంచిర్యాల్, సిద్దిపేట్, మహబూబ్నగర్, మంథిని, జద్చర్ల, రేపాక కు చెందిన 145 మంది స్వాములు గురు స్వాములతో మహా పాదయాత్రలో పాల్గొన్నవారు డి సంపత్ గురుస్వామి, తిరునగర్ శ్రీకాంత్ గురు స్వామి, ముఖేష్ గురుస్వామి, కల్కి గురుస్వామి, మాధవ గురుస్వామి, మధుసూదన్ రెడ్డి గురుస్వామి, దుర్గారెడ్డి గురుస్వామి, రవి గురు స్వామి,లడ్డు గురుస్వామి, సంతోష్ స్వామి, సుమన్ స్వామి కన్నా స్వామి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలకు కృషి చేస్తా

- ఐటిఐ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నేరుగా పాలిటెక్నిక్ అనుమతించాలి
- ప్రైవేటు ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీకి కృషి చేస్తా..
- గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి, గజ్వేల్:**

రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలకై కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. బుధవారం గజ్వేల్ పట్టణంలో పలువురు ఉపాధ్యాయులను, ,పట్టభద్రులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ,నిరుద్యోగ ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు సమస్య లు తెలిసిన వ్యక్తిగా విద్యా రంగ సంస్థల నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించి మండలికి పంపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు... ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలతో పాటు.. మినిమం బేసిక్ శాలరీ అమలకు కృషి చేస్తారని పేర్కొన్నారు...ఐటిఐ మొదటి సంవత్సరం పూర్తిచేయనున్న విద్యార్థులను నేరుగా రెండవ సంవత్సరం లోకి పోలిటెక్నిక్ లో అనుమతివ్వాలనే డిమాండ్ ఉందని, ఐటిఐ విద్యార్థులకు (CBT) కంప్యూటర్ బేస్ డ్ టెస్ట్ బదులు (PPT ) పెన్ పేపర్ టెస్ట్ కు అనుమర్తించాలని డిమాండ్ ఉందని, వారి సమస్యలు పరిష్కరించుకోడానికి కృషి చేస్తామని అన్నారు.. ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన సకాలంలో పెంచేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.. పట్టభద్రులకు మోసటగా నిలవాలని సంకల్పంతో రానున్న పొట్టపతులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు... తెలంగాణ విద్యారంగంలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ తెలంగాణ విద్యా రంగాన్ని అగ్రగముగా నిలిపానని,. ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు.. తన సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.. ఆంధ్ర కార్పొరేట్ కళాశాలలకు దీటు IIT, లో అద్భుత ఫలితాలు సాధించాలని గుర్తు చేశారు .. కొన్ని లక్షల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా డాక్టర్లుగా తీర్చిదిద్దామని.. ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న విద్యావంతుడైన తనను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ కోరారు.. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే ప్రభుత్వ వేతనాన్ని నిరుపేద విద్యార్థులు,ఉద్యోగుల అవసరాల కోసం ఒక నిధి ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి. వెచ్చిస్తానని వెల్లడించారు.. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో లైబ్రరీలు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య నిర్మూలనకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు... 317 జీవో ద్వారా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.

# పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ ల ప్రత్యేక దృష్టి..

**వీడియో కాన్ఫరెన్స్లో భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష**

**ప్రజాభూమి ప్రధాన ప్రతినిధి,కరీంనగర్ :**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టుల విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించామని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని నీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్ ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెల్లింపులు తదితర అంశాలపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయా శాఖల ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీకి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల భూసేకరణ విషయమే ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తమను సంప్రదించాలని సూచించారు. దీనికోసం ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని చిన్న కాళేశ్వరం, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఇచ్చిన మాట ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్ 9,10,11, 12 మిగితా పని పూర్తి చేసేందుకు కావలిసిన నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని, డాటా ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల బ్యాంక్ ఖాతాలో రెండు రోజుల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర అవసరాల మేరకు సన్న రకం ధాన్యం సేకరణ పకడ్బందీగా చేయాలని రైతుల ఖాతాల్లో రూపాయాలు 500 బోనస్ పడేలా ఏర్పాటు చేయాలని సూచించారు.

సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, ధాన్యం సేకరణ తక్కువ కాకుండా చూడాలని సూచించారు. సన్న వడ్లు ఎక్కువ మొత్తంలో కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున కొనుగోళ్లపై దృష్టి పెట్టాలని అన్నారు.

**84% చెల్లింపులు పూర్తి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ధాన్యం కొనుగోలు గురించి మంత్రికి వివరించారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు 53,512 మెట్రిక్ టన్నుల సన్న రకాలు, 1,23,208 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 1,76,720 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు సుమారు 345 కోట్ల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. మొత్తంగా 84 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని, త్వరలోనే మిగతావి చెల్లిస్తామని అన్నారు. సన్న రకాల రైతులకు 11.18 కోట్ల రూపాయల బోనస్ చెల్లించామని తెలిపారు. గత మూడు రోజుల నుండి కొనుగోలు కేంద్రాలకు ఎక్కువ మొత్తంలో సన్నవడ్లు వస్తున్నాయని, నూరు శాతం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాగ్యలక్ష్మి, డిఆర్డిఓ శ్రీధర్ హాజరయ్యారు.

# వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

**ప్రజాభూమి ప్రతినిధి, సంగారెడ్డి:**




సంగారెడ్డి మున్సిపాలిటీ 32 వ వార్డులో సీతారామ శివాంజనేయ స్వామి ఆలయంలో స్థానిక కౌన్సిలర్ నాయికోటి రామప్ప సహకారంతో ఏర్పాటు చేసిన వెల్నెస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ నాయికోటి రామప్ప మాట్లాడుతూ వెల్నెస్ హాస్పిటల్ వారు అందిస్తున్న ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయమని, డిసెంబర్ 31 వరకు ఈ అవకాశం ఆసుపత్రి ఆవరణలో అందుబాటులో ఉంటుందని, స్థానికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నదుకు ధన్యవాదాలు.అంతేకాకుండా వెల్నెస్ హాస్పిటల్ అందిస్తున్న డెలివరీ అయితే అమ్మాయి పుడితే పూర్తిగా ఉచితంగా అందిస్తామని, అబ్బాయి పుడితే పదివేలు రూపాయలు మాత్రమే తీసుకుంటారని, ఆపరేషన్ అయితే ముప్పై వేల రూపాయలు తీసుకుంటారని , డెలివరీ విషయంలో మంచి సర్వీసు నీ అందిస్తున్న, నామినల్ చార్జీలు తీసుకుంటున్న వెల్నెస్ ఆసుపత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సదుపాయాలె కాకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్న, కల్పిస్తున్న స్థానిక కౌన్సిలర్ రామప్ప కి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.గుండేరావు, శ్యం రావు పటేల్, పరమేశ్వర రావు, మల్లికార్జున్ పాటిల్ , ఓపి మార్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ధర్మ నాయక్, డాక్టర్ ఉజ్మ, నర్సింగ్ స్టాఫ్ ప్రవీణ్, కార్తీక్ దాస్ అనుగ్రహ,తదితరులు పాల్గొన్నారు

# అధికారంతో పాటు మతిస్థిమితం కూడా లేకుండా పోయింది

**ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్ :**



ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం కోల్పోగానే కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయాడు అనే ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ వస్తుంది.రైతులకు తగిన న్యాయం చేస్తూ రెండు లక్షల వరకు రుణమాఫీ చేశాము అని,రెండు లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంది అని అన్నారు.గతంలో ఎన్నడు లేనివిధంగా కాలేశ్వరం నీళ్లు లేకుండా భారతదేశంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది అన్నారు. వడ్ల కొనుగోలు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం అని అన్నారు.జిల్లా కలెక్టర్ ఎంతో చిత్తశుద్ధితో నిత్యం ప్రజలతో మమేకమై ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారని కలెక్టర్ ని దూషించడం తగదు అన్నారు. మీ అయ్య కాళ్లు మొక్కితేనే మంచి కలెక్టర్ అవుతారా? లేకపోతే కాంగ్రెస్ కార్యకర్త అవుతారా? మతి భ్రమించి మాట్లాడడం ఇకనైనా మానేయండి అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**



తిమ్మాపూర్ మండల కేంద్రంలో మాలల సింహ గర్జన పోస్టర్ ను జాతీయ మాల మహానాడు తిమ్మాపూర్ మండలం అధ్యక్షుడు ఎలుక రాజు ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీన హైదరాబాద్ పెరెడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జన సభకు అధిక సంఖ్యలో మాలల రావాల్సిందిగా మండలంలో ఉన్న మాల సోదరులందరు మాలల సింహ గర్జన సభకు ప్రతి ఇంటికి తలాలు వేసి అందరు స్వచ్ఛందంగా తరలిరావాలని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడి అంజయ్య, ప్రచార కార్యదర్శి తాళ్ళ వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు గంట శ్రీనివాస్,దామెర సత్యం,ఇరుకుల్ల యాదగిరి,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలను అరికట్టాలి

**బాల్య వివాహాల నుండి విముక్తికై అవగాహన సదస్సు**

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**




జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల సుభాష్ నగర్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల కార్మికుల, సైబర్ నేరాలు, వివిధ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాలను నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, బాల్యవివాహాల గురించి సమాచారం అందించవలసిందిగా కోరారు. బాల్యవివాహాలను అరికట్టడానికి విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నగరంలోని వృద్ధుల,వికలాంగుల ఆశ్రమము, స్వాదార్ హోమ్ ను సందర్శించారు. ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు, ఈ సందర్భంగా వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో మరియు స్వాధార్ హోమ్ లో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జితో పాటు లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, వృద్ధాశ్రమము, స్వాధార్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం..

**ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:**



రైతులకు,వినియోగదారులకు 24గంటలు అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా గునుకులపల్లెలో బిపిసిఎల్ పెట్రోల్,డీజిల్ పంపును పున:ప్రారంభోత్సవం చేసినట్లు చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లెలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్,డీజిల్ పంపును కరీంనగర్ సిఎస్ సేల్స్ మేనేజర్ శరణ్ జిత్, పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి పున: ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరముల నుండి పెట్రోల్ పంపు మూసి వేయబడిందని, మూసివేసిన పెట్రోల్ పంపును తిరిగి ప్రారంభించడం రైతులకు శుభపరిణామమని వారు పేర్కొన్నారు.బిపిసిఎల్ పెట్రోల్,పంపును కన్జ్యూమర్ నుండి రిటైల్ అవుట్లెట్ కమర్షియల్ గా మార్చడం జరిగిందని రమణారెడ్డి చెప్పారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతరం పనిచేస్తుందని,సహకార సంఘం అభివృద్ధికి పరస్పర సహకారం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఈ పెట్రోల్ పంపును ప్రైవేటు పంపులకు దీటుగా వినియోదారులకు,రైతులకు 24గంటలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక చేసినట్టు చెప్పారు.ఈ అవకాశాన్ని రైతులు,ఈ ప్రాంత వినియోగదారులు సద్వినియోగం చేసుకొని సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని రమణారెడ్డి కోరారు.పెట్రోల్ పంపు పున:ప్రారంభోత్సవానికి సహకరించిన నాస్కాబ్ చైర్మన్, కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరు రవీందర్ రావుకు సింగిల్ విండో చైర్మన్ రమణారెడ్డి,పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు ముద్రకోల రాజయ్య, కూతురు రవీందర్ రెడ్డి,పోతరవేని శ్రీనివాస్,తాళ్లపల్లి తిరుపతి గౌడ్,అందే స్వామి,పేరాల లక్ష్మి, మాచమల్ల లచ్చవ్వ,సింగిల్ విండో సీఈవో కాటం నరసయ్య,సంఘ సిబ్బంది,రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మండల అధ్యక్షుడు ఆరిఫ్ హఠాన్మరణం

**ప్రజాభూమి ప్రతినిధి,శంకరపట్నం:**

కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఆరిఫ్ హఠాన్మరణం చెందారు. మండల కేంద్రం కేశవపట్నం గ్రామానికి చెందిన సయ్యద్ ఆరిఫ్ టిడిపి సీనియర్ నాయకుడు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అదే పార్టీలో కొనసాగుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వేళ్ళునుకుపోయిన తెలుగుదేశం పార్టీ పలుసార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పటిష్టంగా నిలిచింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా టైగర్, మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి ముఖ్య అనుచరులలో ఒకరైన ఆరిఫ్ ముద్దసాని దామోదర్ రెడ్డి మరణానంతరం మండల కేంద్రంలో ఆయన విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో తెలుగుదేశం పార్టీ మనుగడ ప్రశ్నార్థకమైన సమయంలో సహచరులంతా పార్టీని వీడి వేరువేరు పార్టీలలో చేరి సర్పంచులుగా, ఎంపీటీసీలుగా ఎదిగినా తాను మాత్రం పార్టీ ఉనికి కాపాడటానికి శంకరపట్నం మండల టిడిపి అధ్యక్షునిగా బాధ్యతలను అందుకొని ఒకే ఒక్కడై తెలుగుదేశం సైనికులను ఏర్పాటు చేస్తూ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూనే గ్రామ సర్పంచ్ గా, ఎంపీటీసీగా, మండల జెడ్పిటిసిగా స్థానిక ఎన్నికల బరిలో నిలిచి తెలుగుదేశం పార్టీని, సైకిల్ గుర్తుని ప్రజలు మరవకుండా నిలపడంలో తన వంతు పాత్ర పోషించారు. ఇటీవలనే ఆంధ్రప్రదేశ్ లో మరోసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఆ విజయ ఛాయలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకాయి. జాతీయ నాయకత్వం రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించగా గత ఆదివారం సయ్యద్ ఆరిఫ్ మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి సభ్యత్వాలను నమోదు చేసి, పార్టీ బలోపేతానికి కృషి చేశారు. కాగా బుధవారం ఉదయం అస్వస్థత కలిగి స్థానికంగా ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేసి, మెరుగైన వైద్య సేవలు అందాలని సూచించగా అంతలోనే సయ్యద్ ఆరిఫ్ తుది శ్వాస విడిచి హఠాత్తుగా మరణించారు. ఆయనకు, భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తోటి నాయకులలో కొందరు వివిధ పార్టీలలో చేరి నాయకులుగా ఎదిగిన కొందరు ప్రభుత్వ ఉద్యోగాలతో స్థిరపడినా, తాను నమ్మిన పార్టీ సిద్ధాంతాలను వీడక టిడిపిలోనే ఉంటూ పార్టీ మనుగడకు శ్రమించారు. మండలంలో టిడిపి సీనియర్ నాయకుడుగా గుర్తింపు పొందిన సయ్యద్ ఆరిఫ్ మరణంతో విషాదం అలుముకుంది. వివిధ పార్టీల నాయకులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులర్పించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలుగుదేశం జాతీయ నాయకత్వం ఆరిఫ్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.



# ఎంఈఓలు పాఠశాలలో తనిఖీలు చేయాలి

**ఎంఈవో లు రోజుకో పాఠశాల సందర్శించాలి**
**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి**
**కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్ ;**




తమ మండలంలోని రోజుకో పాఠశాల సందర్శిస్తూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఎంఈఓలకు సూచించారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేటప్పుడు కార్మికులు.. అన్ని జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. సరుకుల నిల్వ గది, రికార్డులు పరిశీలించి నాణ్యత పాటిస్తున్నారో.. లేదో చూడాలన్నారు. విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకోవాలన్నారు.వీలైతే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా పాఠశాలకు రప్పించి వారి సమక్షంలో భోజనం చేయాలన్నారు. పౌష్టికాహారం విషయంలో రాజీ పడొద్దని.. మెనూ పాటించేలా చూడాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులకు సెల్ ఫోన్ అనుమతించొద్దన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఆర్ఎంపీల వద్దకు వెళ్లకుండా పీహెచ్ సీ వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. ఉపాధ్యాయులు.. పాఠాలతోపాటు క్రమశిక్షణ,నైతిక విలువలను బోధించేలా చర్యలు చేపట్టాలని ఎంఈఓలకు సూచించారు.హాస్టల్ ల నిర్వహణపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనను సంప్రదించాలని సూచించారు. డీఈఓ జనార్ధన్ రావు, వివిధ మండలాల ఎంఈఓలు పాల్గొన్నారు.

# పుణెలో ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్ ప్లేఆఫ్స్, ఫైనల్

- డిసెంబర్ 29, ఆదివారం మెగా ఫైనల్
- డిసెంబర్ 26న ఎలిమినేటర్ మ్యాచ్‌లు, డిసెంబర్ 27న సెమీఫైనల్స్
- పీకేఎల్ ట్రోఫీ కోసం ప్లే ఆఫ్స్‌లో పోటీ పడనున్న టాప్–6 జట్లు



**పుణె, నవంబర్ 27, 2024:**

ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11 ప్లేఆఫ్స్, ఫైనల్‌కు మహారాష్ట్రలోని పుణె ఆతిథ్యం ఇవ్వనుంది. డిసెంబర్ 26 నుంచి 29 వరకు పుణెలోని బాలెవాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని బ్యాడ్మింటన్ హాల్‌లో ప్లేఆఫ్స్, ఫైనల్ జరుగుతాయని ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) నిర్వాహకులు మషాల్ స్పోర్ట్స్ ప్రకటించింది. లీగ్ దశలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. 3 నుంచి 6వ స్థానాల్లో నిలిచే జట్లు జట్లు డిసెంబర్ 26న జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌ల్లో తలపడతాయి. 3, 6స్థానాల్లో నిలిచిన జట్లుఎలిమినేటర్- 1లో పోటీ పడతాయి. 4,5వ స్థానాల్లో జట్లు ఎలిమినేటర్- 2 పోరులో తలపడతాయి. ఎలిమినేటర్-1 విజేత, లీగ్ దశ టాపర్‌తో తొలిసెమీఫైనల్లో పోటీ పడుతుంది. అలాగే ఎలిమినేటర్- 2 విజేత, లీగ్ దశ రెండో స్థానంలోని జట్టుతో రెండో సెమీఫైనల్లో తలపడుతుంది. ఈ రెండు సెమీఫైనల్స్ డిసెంబర్ 27న జరుగుతాయి. సెమీఫైనల్లో గెలిచిన రెండు జట్ల మధ్య డిసెంబర్ 29న పీకేఎల్ విజేతను తేల్చే మెగా ఫైనల్ జరుగుతుంది. పీకేఎల్ 11వ సీజన్ లీగ్ పోటీలు ప్రస్తుతం నోయిడాలో జరుగుతుంది. డిసెంబర్ 1 వరకు నోయిడా ఇండోర్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం డిసెంబర్ 3 నుంచి 24 వరకు జరిగే తదుపరి మ్యాచ్‌ల కోసం పుణెకు వెళ్తుంది. అదే వేదికపై ప్లేఆఫ్స్ కూడా జరుగుతాయి. ''కబడ్డీ స్ఫూర్తికి ప్రసిద్ధి చెందిన పుణెకు ప్లేఆఫ్స్, ఫైనల్ పోటీలను తీసుకురావడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ సీజన్ హోరాహోరీ పోరాటాలతో సాగుతూ హైదరాబాద్ నుంచి నోయిడాకు చేరుకుంది. ఇప్పుడు పుణెకి వెళుతున్నందున అదే స్థాయిలో ఉత్సాహం, ఉత్కంఠభరితమైన పోటీ ఉంటుందని అంచనా వేస్తున్నాం. మహారాష్ట్రకు చెందిన ప్రతిభావంతులైన ఆటగాళ్లు అనేక జట్లలో సత్తా చాటుతున్నారు. కాబట్టి ఈ సీజన్‌లో చాంపియన్‌ను నిర్ణయించే ఈ నిర్ణయాత్మక మ్యాచ్‌ల కోసం కబడ్డీని ఇష్టపడే ఇక్కడి అభిమానులు ఒక అద్భుతమైన వాతావరణాన్ని సృష్టిస్తారని మేము విశ్వసిస్తున్నాం' మషాల్ బిజినెస్ హెడ్, ప్రొ కబడ్డీ లీగ్ ఛైర్మన్ అనుపమ్ గోస్వామి అన్నారు. అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏకేఎఫ్ఐ)తో కలిసి మషాల్ స్పోర్ట్స్,స్టార్ ఇండియా ప్రై. లిమిటెడ్ దేశంలోని అత్యంత విజయవంతమైన స్పోర్ట్స్ లీగ్‌లలో ఒకటిగా పీకేఎల్‌ను తీర్చిదిద్దింది. దేశంలోని అన్ని స్పోర్ట్స్ లీగ్‌లలో అత్యధిక సంఖ్యలో మ్యాచ్‌లను కలిగి ఉన్న ఈవెంట్ ఇది. ప్రొ కబడ్డీ లీగ్ భారత స్వదేశీ క్రీడ అయిన కబడ్డీకి, ఆటగాళ్లకు జాతీయంగా, అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చింది.



## బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ.. షమి ఇప్పట్లో ఆస్ట్రేలియాకు వెళ్లడా?

టీమ్‌ఇండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమి ఇప్పట్లో ఆస్ట్రేలియాకు వెళ్లేలా కనిపించడం లేదు. ప్రస్తుతం భారత జట్టు బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనలోఉన్న సంగతి తెలిసిందే. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ బౌలర్లు అదరగొట్టి ఆసీస్‌ను తక్కువ స్కోరుకే ఆలౌట్ చేశారు. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు సిరాజ్, హర్షిత్ రాణా చక్కటి సహకారం అందించారు. దీంతో ఇప్పటికిప్పుడు షమిని ఆసీస్‌కు పంపాలను కోవట్లేదట. ఈ అంశంపై అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. 'షమిని ఆస్ట్రేలియాకు పంపే ప్రయత్నం గురించి ఇప్పటి వరకు ఎలాంటి చర్చ జరగలేదు. ప్రస్తుతానికి టూర్‌కు ఎంపికైన ఫాస్ట్ బౌలర్లు, పెర్త్‌లో జరిగిన తొలి టెస్ట్ తుది జట్టులో ఉన్న ఆటగాళ్లు రాణిస్తున్నారు' అని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు.గాయం నుంచి కోలుకున్న షమి.. భారత జట్టులో పునరాగమనం చేయాలనే ఆలోచనతో ఉన్నాడు. ఇటీవల రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున ఆడి మధ్యప్రదేశ్‌పై ఐదు వికెట్లు సాధించాడు. దీంతో షమి ఫిట్‌నెస్, ఫామ్ చాటుకున్నట్లయింది. ప్రస్తుతం ఈ బెంగాల్ పేసర్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడుతున్నాడు. మరోవైపు, భారత మాజీలు, అభిమానులు షమిని తొందరగా ఆస్ట్రేలియాకు పంపాలని కోరుతున్నారు. తొలి టెస్టులో ఓడినంత మాత్రాన ఆసీస్‌ను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదని, బుమ్రాకు షమి తోడైతే పేస్ విభాగం మరింత పటిష్టంగా మారుతుందని అభిప్రాయపడుతున్నారు. ఇక సిరీస్ విషయానికొస్తే.. రెండో టెస్టు (పింక్ బాల్ టెస్టు) డిసెంబరు 6 నుంచి అడిలైడ్ వేదికగా ప్రారంభంకానుంది. అంతకంటే ముందు ఆస్ట్రేలియా దేశవాళీ జట్టు ప్రైమిస్టర్స్ XI, ఇండియా 'ఎ' మధ్య రెండు రోజుల వార్మప్ మ్యాచ్ జరగనుంది. కాన్‌బెర్రాలో జరిగే ఈ మ్యాచ్ నవంబర్ 30న మొదలై డిసెంబరు 1న ముగియనుంది.



## నా నేపథ్యం నాకు విశ్వాసాన్నిస్తుంది

పెర్త్: యువ బ్యాటింగ్ సంచలనం యశస్వి జైస్వాల్ (Yashsavi Jaiswal) ప్రయాణం అందరికీ తెలిసిందే. ఎన్నో కష్టాలను తట్టుకుని నిలిచి ఈ స్థితికి వచ్చాడు. ఆజాద్ మైదానంలో శిక్షణ కోసం ఉత్తర్ ప్రదేశ్‌లోని భదోహి నుంచి పదేళ్ల వయసులో ముంబయి చేరుకున్నాడు. గ్రౌండ్స్‌మెన్‌తో కలిసి టెంట్లలో జీవించాడు. ఆహారానికి అవసరమైన డబ్బు కోసం రాత్రి పూట పానీపురి అమ్మాడు. జైస్వాల్‌ది ఓ స్ఫూర్తి గాథ. అందుకే తన నేపథ్యం తనకెప్పుడూ ఆత్మవిశ్వాసాన్నిస్తూనే ఉంటుందంటున్నాడు జైస్వాల్. ''నా నేపథ్యం వల్ల ఎలాంటి క్లిష్టపరిస్థితుల నుంచైనా బయటపడగలను. ఎప్పుడూ పోరాడుతూనే ఉంటా. ఎప్పుడూ యుద్ధంలో ఉండాలనుకుంటా. యుద్ధాన్ని గెలవాలనుకుంటా. నాకు ఈ జీవితాన్నిచ్చిన దేవుడికి కృతజ్ఞతలు'' అని అతడు చెప్పాడు.

# లఖ్‌నవూ కెప్టెన్‌గా రిషభ్ పంత్ కాదా? రేసులో ఎవరంటే?

ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర వెచ్చించి మరీ రిషభ్ పంత్‌ను లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ సొంతం చేసుకుంది. దిల్లీ సారథిగా బాధ్యతలు నిర్వర్తించిన అతడిని లఖ్‌నవూ కెప్టెన్సీని అప్పగించేందుకే అంత మొత్తం పెట్టిందనే వాదనా ఉంది. ఎందుకంటే కేఎల్ రాహుల్‌ను అట్టిపెట్టుకోకపోవడం కూడా ఈ వాదనకు బలం చేకూర్చేదే. కానీ, మరో స్టార్ ఆటగాడు నికోలస్ పూరన్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సోషల్ మీడియా వేదికగా చర్చ మొదలైంది. పూరన్‌ను ఎల్ఎస్‌జీ రూ.21 కోట్లకు అట్టిపెట్టుకొంది. మరోవైపు పంత్‌ను రూ.27 కోట్లకు దక్కించుకున్న సంగతి తెలిసిందే.

**లఖ్‌నవూ షేర్ చేసిన వీడియోనే దానికి కారణం..**

తన జట్టును పరిచయం చేస్తూ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఓ వీడియోను నెట్టింట షేర్ చేసింది. అందులో మొదట నికోలస్ పూరన్‌ను చూపించింది. పూరన్‌కు సంబంధించిన స్లైడ్స్‌ను ప్రదర్శించింది. ఇక మార్‌క్రమ్, డేవిడ్ మిల్లర్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్, రిషభ్ పంత్‌ను పరిచయం చేసింది. దీంతో నికోలస్‌కే జట్టు పగ్గాలు అప్పగిస్తారని అభిమానులూ చర్చించుకోవడం మొదలైంది. అయితే, భారీ మొత్తం వెచ్చించిన పంత్‌కే అవకాశం ఇస్తారనే వారూ లేకపోలేదు.

**అందుకే తీసుకోలేకపోయాం: దిల్లీ సహయజమాని పార్థ్ జిందాల్**

''భారత క్రికెట్‌లో సౌరభ్ గంగూలీ తర్వాత నాకిష్టమైన క్రికెటర్ పంత్. అతడితో నాకు భావోద్వేగమైన ఎటాచ్‌మెంట్ ఉంది. ఈసారి మేం నాకిష్టమైన క్రికెటర్‌ను మిస్ చేసుకున్నాం. అయితే, ఆక్షన్‌లో మేం తీసుకున్న క్రికెటర్లపై సంతోషంగానే ఉన్నా. రైట్ టు మ్యాచ్ ద్వారానైనా పంత్‌ను తీసుకుందామని భావించాం. కానీ, రూ.27 కోట్లకు వెళ్లడంతో మా ప్రణాళికలు ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్తాయని అనిపించింది. మా ఓనర్‌షిప్‌నకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఏం నిర్ణయం తీసుకున్నా కలసికట్టుగా ఉంటుంది. రిషభ్ పంత్ గురించి చాలా చర్చించాం. అతడు గత సీజన్‌లో ఉన్నాడా? లేదా? అనేది పట్టింపే కాదు. దిల్లీకి వచ్చినప్పుడు అతడు కుర్రాడే. మేం మొదట అవకాశం ఇచ్చాం. పంత్ దిల్లీతో ఉండకూడదని అనుకున్నాడు. మేం అతడి నిర్ణయాన్ని గౌరవిస్తాం. వేలంలో తీసుకోవాలని ప్రయత్నించినా.. ధర వ్యత్యాసం ఎక్కువగా ఉండటంతో వీలుపడలేదు'' అని పార్థ్ వెల్లడించాడు.





## తలైవాస్ 40... యోధాస్ 26

నోయిడా: ప్రొ కబడ్డీ లీగ్‌లో తమిళ్ తలైవాస్ సత్తా చాటింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 4026తో యూపీ యోధాస్‌ను మట్టికరిపించింది. ఈ రెండు జట్ల మధ్య జరిగిన గత మ్యాచ్‌లో ఓడిన తలైవాస్.. ఈసారి సత్తా చాటింది. అయితే మొదట్లో యోధాసే బాగా ఆడింది. విరామానికి 1712తో నిలిచిన ఆ జట్టు, ఈసారి కూడా గెలిచేలా కనిపించింది. కానీ ద్వితీయార్ధంలో తలైవాస్ అద్భుతంగా పుంజుకుంది. సబ్‌స్టిట్యూట్ మసనముత్తు (6 పాయింట్లు) అదిరే ప్రదర్శన చేశాడు. అతడితో పాటు మొయిన్ (8), నరేందర్ (6) రాణించడంతో మ్యాచ్‌లో తలైవాస్ పైచేయి సాధించింది. యోధాస్ జట్టులో గగన్ గౌడ (8) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దబంగ్ దిల్లీ, పట్నా పైరేట్స్ మధ్య జరిగిన మరో మ్యాచ్ 3939తో టైగా ముగిసింది.




## 29న ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ఖరారు

దుబాయ్: ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను (Champions Trophy 2025) ఖరారు చేసేందుకు ఐసీసీ భేటీ కానుంది. ఈనెల 29న వర్చువల్‌గా నిర్వహించే సమావేశంలో షెడ్యూల్‌పై ఐసీసీ తుది నిర్ణయం తీసుకోనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చిలో పాకిస్థాన్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. అయితే పాక్‌లో పర్యటించేందుకు భారత్ విముఖత చూపడంతో షెడ్యూల్ ప్రకటన ఆలస్యమవుతోంది. 2008లో ముంబయిపై ఉగ్రవాదుల దాడి తర్వాత పాక్‌లో భారత్ పర్యటించలేదు. పాక్‌కు రావడం సాధ్యంకాదని తేల్చిన భారత్.. హైబ్రిడ్ పద్ధతిలో యూఏఈలో తమ మ్యాచ్‌లు ఆడతామని స్పష్టంచేసింది. అయితే భారత్ ప్రతిపాదనకు పాక్ అంగీకరించలేదు. దీంతో షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకునేందుకు ఐసీసీ (ICC) స్వయంగా రంగంలోకి దిగింది. డిసెంబరు 1న ఐసీసీ అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు స్వీకరించనుండగా.. అందుకు రెండ్రోజుల ముందు ఈ భేటీ జరుగనుండటం విశేషం.

# టాప్ లేపిన బుమ్రా

**రెండో ర్యాంక్‌కు యశస్వి, ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్**

దుబాయి: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) బుధవారం తాజాగా ప్రకటించిన టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా క్రికెటర్లు సత్తా చాటారు. బౌలింగ్ విభాగంలో స్పీడ్‌స్టర్ జస్‌ప్రిత్ బుమ్రా అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు. బ్యాటింగ్‌లో యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ రెండో ర్యాంక్‌కు చేరుకున్నాడు. సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లి 9 స్థానాలు మెరుగుపరుచుకుని 13వ ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో రవీంద్ర జడేజా టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు. అశ్విన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అక్షర్ పటేల్ ఏడో ర్యాంక్‌లో నిలిచాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో అసాధారణ బౌలింగ్‌తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన బుమ్రా ర్యాంకింగ్స్‌లోనూ సత్తా చాటాడు. ఇప్పటి వరకు మూడో స్థానంలో ఉన్న బుమ్రా తాజా ర్యాంకింగ్స్‌లో టాప్ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. బుమ్రా 883 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడ 872 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ హాజిల్‌వుడ్ 860 పాయింట్లతో మూడో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఇక టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఒక ర్యాంక్‌ను మెరుగుపరుచుకుని నాలుగో స్థానానికి ఎగబాకాడు. భారత్‌కే చెందిన మరో స్టార్ బౌలర్ రవీంద్ర జడేజా ఏడో ర్యాంక్‌లో నిలిచాడు.

**జైస్వాల్ జోరు..**

బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ సత్తా చాటాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో అద్భుత సెంచరీ సాధించిన యశస్వి తాజా ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకున్నాడు. కిందటి ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉన్న యశస్వి ప్రస్తుతం రెండో ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. 825 పాయింట్లతో యశస్వి టాప్2లో కొనసాగుతున్నాడు. టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ తాజా ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. పంత్ 736 పాయింట్లతో ఆరో ర్యాంక్‌లో నిలిచాడు. సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా తన ర్యాంక్‌ను గణనీయంగా మెరుగుపరుచుకున్నాడు. కోహ్లి ఏకంగా 9 ర్యాంక్‌లు ఎగబాకి 13వ ర్యాంక్‌లో నిలిచాడు. శుభ్‌మన్ గిల్ 17వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. కాగా, ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ (903) పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో భారత స్టార్ రవీంద్ర జడేజా 423 పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు.అశ్విన్ 290 పాయింట్లతో రెండో, అక్షర్ పటేల్ 239 పాయింట్లతో ఏడో ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. వన్డే బ్యాటింగ్ విభాగంలో పాకిస్థాన్ సీనియర్ ఆటగాడు బాబర్ ఆజమ్ 809 పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ 765 పాయింట్లతో రెండో, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి 763 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు.





# గురకకు గుడ్ బై చెప్పేద్దాం!

**గురక.... ఈ రోజుల్లో ఎంతో మందిని వేధిస్తున్న సమస్య. గురక సమస్య ఎదుర్కొనే వాళ్లలో మగ వాళ్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నా.. ఇంట్లో ఆడవాళ్లకు తిప్పలు తప్పవు. గురక వల్ల సరిగా నిద్ర పోలేరు. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. పక్కవారికి కూడా ఇబ్బందిగానే ఉంటుంది. అయితే గురకను తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలు ఉన్నాయి.**

### ప్రధాన కారణం అదే...

గురక ఆరోగ్యకరమైన సంకేతం కాదు. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. గురకపెట్టే వారికే కాదు పక్కన పడుకున్న వారికి కూడా ఇది ఎంతో ఇబ్బంది కలిగించే సమస్య. ప్రధానంగా నోరు లేదా ముక్కు ద్వారా గాలి ప్రవహించడానికి అడ్డంకి ఏర్పడినప్పుడు ఇలా గురక శబ్దం వస్తుంది. గురక ఒక్కోసారి ప్రమాదకరంగా కూడా మారుతుంది. అసలు గురక ఎందుకు వస్తుందో? దాన్ని తగ్గించుకోవడానికి ఉన్న చిట్కాలు ఏంటో తెలుసుకుందాం.

**మరికొన్ని కారణాలు..**

గురక వయసు పెరిగే కొద్దీ వచ్చే అవకాశం ఎక్కువ. ఎందుకంటే మన శరీర వయసుతో పాటు గొంతులోని కండరాల వయసు కూడా పెరుగుతుంది. అవి ఎక్కువగా పని చేయకుండా రిలాక్స్ అవ్వడానికి ఇష్టపడతాయి. ఆ సమయంలో గురక వచ్చే అవకాశం ఉంది. ఊబకాయం వల్ల కూడా గురక అధికంగా వస్తుంది. మెడ, గొంతు చుట్టూ కొవ్వు అధికంగా పేరుకుపోవడం వల్ల అక్కడ ఉన్న శ్వాసనాళాలు కుచించుకుపోతాయి. దీని వల్ల గురక శబ్దం వస్తుంది. అలర్జీలు, జలుబు, సైనస్ ఇన్ఫెక్షన్లు వచ్చినా కూడా నాసిక మార్గాలు గాలి సులువుగా ప్రవహించలేదు. అప్పుడు గురక వంటి శబ్దాలు వస్తాయి. మీ స్లీపింగ్ పొజిషన్ కూడా గురక రావడానికి కారణం అవుతుంది. ఆల్కహాల్ అధికంగా తాగే వారిలో కూడా గురక వస్తుంది. మరొక తీవ్రమైన సమస్య స్లీప్ డిజార్డర్ అని పిలిచే రోగం ఉన్నవారిలో కూడా గురక వచ్చే అవకాశం చాలా ఎక్కువ. ఇలాంటివారికి గురక శబ్దం అధికంగా వస్తుంది.

**పొంచి ఉన్న ప్రమాదం...**

**గురకను పెద్దగా ఎవరూ పట్టించుకోరు. అది హానికరం కాదని అనుకుంటారు. కొంతమేరకు అది నిజమే, కానీ కొన్నిసార్లు గురక కొన్ని ఆరోగ్య ప్రమాదాలతో ముడిపడి ఉంటుంది. అందులో ముఖ్యమైనది స్లీప్ అప్నియా నిద్రలో ఉండగానే శ్వాస ఆగిపోతుంది. ఆక్సిజన్ స్థాయిలో తగ్గిపోతాయి. దీని వల్ల ఒక్కొక్కసారి మరణం కూడా సంభవించవచ్చు. స్లీప్ అప్నియా వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటివి వచ్చే అవకాశం పెరుగుతూ ఉంటుంది. గురక వల్ల సరిగా నిద్ర పట్టక పగటి పూట అలసటగా ఉంటుంది. ఏకాగ్రత దెబ్బతింటుంది.**

**గురకను ఆపడం ఎలా?**

- మీరు అధిక బరువుతో బాధపడుతుంటే వెంటనే ఆ బరువును తగ్గించుకోండి. ఎప్పుడైతే బరువు తగ్గుతుందో మెడ చుట్టూ ఉన్న కొవ్వు కూడా కరిగిపోతుంది. దీనివల్ల అక్కడున్న వాయు మార్గాలలో గాలి ప్రవాహం సులువుగా జరుగుతుంది. అప్పుడు గురకరావడం తగ్గుతుంది.
- పడుకునే పొజిషన్ బట్టి గురక వచ్చే అవకాశం ఉంది. కాబట్టి సైడ్ స్లీపింగ్ పొజిషన్‌కు మారడం మంచిది, అంటే ఎడమవైపు లేదా కుడివైపు తిరిగి పడుకోవడం వల్ల వాయు మార్గాలు తెరిచి ఉంటాయి. కొంతమేరకు గాలి ప్రవాహం సులువుగా జరుగుతుంది.
- నిద్రపోయేటప్పుడు మీ తలను పైకి ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి. అంటే తల కింద అదనపు దిండ్లు పెట్టి తల ఎత్తుగా పెట్టుకుంటే వాయు మార్గం తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. దీని వల్ల కూడా గురక ఆగుతుంది.
- శరీరంలో డిహైడ్రేషన్ సమస్య ఉన్నా కూడా గురక వచ్చే అవకాశం ఉంది. గొంతు, ముక్కు భాగాలలో శ్లేష్మం అధికంగా చేరిపోతుంది. దీని వల్ల గురక ఎక్కువవుతుంది. కాబట్టి రోజంతా మూడు లీటర్లకు తగ్గకుండా నీళ్లు తాగేందుకు ప్రయత్నించండి.
- రాత్రిపూట మద్యపానం చేసే వారి సంఖ్య ఎక్కువ. ఈ ఆల్కహాల్ గొంతులోని కండరాలను సంకోచించేలా చేస్తుంది. దీని వల్ల గాలి సరిగా ఆడదు. కాబట్టి నిద్ర వేళకు ముందు మద్యం సేవించడం పూర్తిగా మానేయడమే ఉత్తమం.
- జలుబు, ఫ్లూ వంటి వాటితో బాధపడుతుంటే తగిన మందులు వేసుకోండి. శ్లేష్మం వాయు మార్గాల్లో అడ్డుపడకుండా జాగ్రత్త పడండి. గురక దానికదే పోతుంది.

# షుగర్ ఉన్నా ఈ పండ్లు తినొచ్చు

**సాధారణంగా ఎవరికైనా షుగర్ వ్యాధి రాగానే ఏదైనా తినాలంటే చాలా అనుమానాలుంటాయి. పండ్లు తిందామంటే ఏవి తినాలో, ఏవి తినకూడదోనన్న సందేహాలు వస్తుంటాయి. అలాంటి వారు ఈ పండ్లను ఏమాత్రం భయంలేకుండా తీసుకోవచ్చు. అవేంటంటే..**

### ఆపిల్స్:

ఆపిల్స్ ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇన్‌ఫెక్షన్లకు దూరంగా ఉండొచ్చు. సాధారణంగా ఆపిల్ రోజు తినే పండు. చాలా మంది వైద్యులు మరియు నిపుణులు రోజుకు ఒక ఆపిల్ అయిన తినమని సలహా ఇస్తుంటారు. కారణం, ఆపిల్లో మన శరీరానికి కావలసిన అన్ని పోషకాలు అందించబడతాయి.



### ద్రాక్ష :



ద్రాక్షపండ్లు రక్తప్రసరణను మెరుగుపరచడంలో ముందుంటాయి. వీటిని తినడం వల్ల శరీరంలోని కొవ్వుశాతం కూడా తగ్గుతుంది. వేసవిలో చల్లదనాన్ని, శీతాకాలంలో వెచ్చదనాన్ని, వర్షా కాలంలో సమతుల్యత గల పండ్లను తినడం వల్ల మనిషి శరీరంలోని అవయవాలు సక్రమంగా పని చేసి జీర్ణక్రియ సాఫీగా జరిగి ఆరోగ్యంగా జీవిస్తున్నాడు. అవన్నీ ద్రాక్షలో మీకు లభిస్తాయి.


### దానిమ్మపండు:

ఈ పండ్లలో చక్కెర నిల్వలు స్వల్పంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షణ కల్పిస్తాయి. కాబట్టి షుగర్ పేషెంట్లు ఏమాత్రం భయపడకుండా ఈ పండ్లను తినొచ్చు.



### పుచ్చకాయలు:

దీంట్లో గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇందులోని పొటాషియం కిడ్నీల పనితీరుని మెరుగ్గా చేస్తుంది కాబట్టి షుగర్ వ్యాధిగ్రస్తులు ఈ పండుని తీసుకోవచ్చు. విటమిన్ సి కలిగిన పండ్లు డయాబెటిస్ పేషెంట్లకి ఎంతో మంచిది.





### కమలా పండ్లు:

కమలా పండ్లు తినడం వల్ల అందులోని క్యాల్షియం ఎముకలకు దృఢత్వాన్నిస్తుంది. ఈ పండులో అధిక మోతాదులో లభించే విటమిన్ 'ఎ' వల్ల దృష్టి లోపాలను నివారిస్తుంది. ఇందులో క్యాల్షియం, ఫాస్పరస్, ఇనుము, సోడియం, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి. ఇందులోని ఏ, సీ విటమిన్లతో పాటు థయామిన్, నియాసిన్, రైబోఫ్లేవిన్ తదితరాలు మెండుగా ఉంటాయి.

### అంజీర్:

ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉన్న అంజీరా పండ్లు ఇన్సులిన్ ఫంక్షన్‌ని కంట్రోల్ చేస్తుంది. కొంచెం వగరు, కొంచెం తీపి, కాస్త వులువు ఉండే అంజీర్ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అంజీర్‌తో విటమిన్ఎ, బి1, బి2, కాల్షియం, ఐరన్, పాస్పరస్, మెగ్నీషియం, సోడియం, పొటాషియంతోపాటు క్లోరిన్ లభిస్తాయి. కాబట్టి షుగర్ వ్యాధిగ్రస్తులు ఈ పండ్లని తీసుకోవచ్చు.



### జామపండ్లు:

జామపండులో ఎన్నో పోషకాలున్నాయి. విటమిన్ ఎ, సి, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఈ పండ్లు మధుమేహులకు చాలా మంచివి. ఆరెంజ్‌లోని విటమిన్ సి జామపండులో నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది. జామకాయను తినడం ద్వారా దంతాలు, చిగుళ్లకు బలం చేకూరుతుంది. జామపండును రోజుకు రెండేసి తీసుకోవడం ద్వారా షుగర్ ను కంట్రోల్ లో పెట్టవచ్చు.



# సోయా చంక్స్.. లాభాలతో పాటు నష్టాలూ ఉన్నాయ్!





### సోయా చంక్స్ ప్రయోజనాలు..

ప్రోటీన్లు పుష్కలంగా ఉండే సోయా చంక్స్ తింటే చురుకుగా, ఫిట్‌గా ఉంటారు. బరువు తగ్గడం, క్యాన్సర్, శారీరక అభివృద్ధి, మధుమేహం, అధిక రక్తపోటు, బోలు ఎముకల వ్యాధి వంటి వ్యాధులు రాకుండా ప్రభావవంతంగా ఉంటుంది. అయితే సోయా చంక్‌స్‌ను మితంగా తీసుకుంటేనే శరీరానికి మంచిది. మరీ ఎక్కువగా తింటే శరీరానికి కలిగే మంచి కంటే చెడే ఎక్కువ ఉంటుందని పౌష్టికాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### సోయా చంక్స్ తీసుకోవడం వల్ల నష్టాలు ఇవే..

- **మహిళలు, షుగర్ వ్యాధిగ్రస్తులు సోయా చంక్స్ తినకూడదు**
- **పీరియడ్స్ టైంలో అధిక రక్తస్రావం లేదా నొప్పి ఉన్నవారు సోయా చంక్స్ తినొద్దు**
- **సోయా చంక్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కుటుంబ నియంత్రణలో సమస్యలు, పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావం జరుగుతాయి**
- **ఈస్ట్రోజెన్ హార్మోన్ పెరగడం వల్ల నిద్రలేమి, ఒత్తిడి, రుతుక్రమంలో ఆటంకాలు ఎదురవుతాయి**
- **సోయా చంక్స్ తో వల్ల మహిళల్లో చాలా హార్మోన్ల సమస్యలు వస్తాయి**
- **పురుషులు ఎక్కువగా తినడం మంచిది కాదు**
- **పురుషుల్లో లైంగిక శక్తి తగ్గుతుంది**
- **అబ్బాయిల్లో హార్మోన్స్ సమతుల్యత దెబ్బ తింటుంది**
- **లిబిడో పవర్, స్పెర్మ్ కౌంట్ సంతానోత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది**



మీ రొటీన్ డైట్‌లో సోయా చంక్స్ ని చేర్చుకోవడం ద్వారా మీ శరీర అవసరాలను కొంత మేరకు తీర్చుకోవచ్చు. ఇందులో చాలా ప్రొటీన్లు లభిస్తాయి. హెల్త్‌లైన్‌లో ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, సోయా చంక్స్ ప్రొటీన్ నిధి మాత్రమే కాదు.. ఫైబర్, ఖనిజాలు, విటమిన్లు కూడా ఇందులో పుష్కలంగా లభిస్తాయి. మీరు దీన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చవచ్చు, కానీ ఏదైనా అధికంగా ఉంటే హానికరం అని గుర్తుంచుకోండి. సోయా చంక్స్ ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, దాని అధిక వినియోగం వల్ల శరీరంలో ఈస్ట్రోజెన్ పరిమాణం పెరుగుతుంది, దీని కారణంగా స్త్రీలు పీరియడ్‌స్‌లో అధిక రక్తస్రావం, రుతుచక్రంలో భంగం, ఆకలి లేకపోవడం, నిద్రలేమి, ఒత్తిడి, ఆకస్మిక బరువు పెరుగటం వంటి సమస్యలు ఏర్పడే అవకాశముంది. అందుకే మహిళలు తమ ఆహారంలో ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవడం మంచిది.

ప్రజాభూమి




# 8 ఆస్కార్‌లు గెలిచిన చిత్రం.. సీక్వెల్ సిద్ధం

'స్లమ్‌డాగ్ మిలియనీర్'.. ఈ చిత్రానికి భాషతో సంబంధం లేకుండా అభిమానులున్నారు. 2008లో విడుదలైన ఈ సినిమా ఏకంగా 8 ఆస్కార్‌లను సొంతం చేసుకొని రికార్డు సృష్టించింది. ఇప్పుడు దీని సీక్వెల్‌కు (సంబంధించిన వార్తలు బయటకు రావడంతో అందరిలోను ఆసక్తి నెలకొంది. ఇటీవల ప్రారంభించిన బ్రిడ్జ్ 7 అనే నిర్మాణసంస్థ ఈ సినిమా సీక్వెల్ హక్కులను సొంతం చేసుకున్నట్లు ది హాలీవుడ్ రిపోర్టర్ పేర్కొంది. దీని గురించి దర్శకుడు మాట్లాడుతూ.. "కొన్ని కథలను ప్రేక్షకులు ఎప్పటికీ మర్చిపోరు. ఎన్ని సంవత్సరాలైనా అవి ఆసక్తిగానే ఉంటాయి. అలాంటి వాటిల్లో ఒకటి 'స్లమ్‌డాగ్ మిలియనీర్'. మంచి కథకు భాషాపరమైన హద్దులు ఉండవని ఈ చిత్రం నిరూపించింది" అన్నారు.

# 'పుష్ప ది రూల్' షూట్ పూర్తి.. రష్మిక ఎమోషనల్ పోస్ట్

అల్లు అర్జున్, రష్మిక జంటగా నటిస్తోన్న చిత్రం 'పుష్ప ది రూల్'. సుకుమార్ దర్శకుడు. సోమవారం (నవంబరు 25)తో ఈ సినిమా షూటింగ్ పూర్తైన విషయం తెలిసిందే. ఎన్నోఏళ్ల నుంచి ఈ సినిమా కోసం తాను వర్క్ చేస్తున్నానని.. ఇకపై ఈ సెట్‌లోకి రాలేనని తెలిసి తాను ఎంతో భావోద్వేగానికి గురయ్యానని నటి రష్మిక తెలిపారు. "డియర్ డైరీ.. నవంబరు 25 నా జీవితంలో ఎన్నో భావోద్వేగాలతో కూడుకున్న రోజు. ఏం మాట్లాడాలో కూడా తెలియడం లేదు. 24వ తేదీ సాయంత్రం మేమంతా షూట్ పూర్తి చేసుకొని చెన్నైలో ఈవెంట్‌కు హాజరయ్యాం. అదేరోజు తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశాం. ఇంటికి వెళ్లి దాదాపు నాలుగు గంటలు నిద్రపోయా. ఉదయాన్నే నిద్ర లేచి 'పుష్ప' షూట్‌కు పరుగులు పెట్టా. ఈ సినిమాకు ఇదే నా ఆఖరి రోజు షూట్. స్పెషల్ సాంగ్ షూట్ చేశాం. రాత్రి వరకూ సెట్‌లోనే ఉన్నా. ఇది ఆఖరిరోజులా ఏమాత్రం నాకు అనిపించలేదు. గత ఐదేళ్లు ఈ సినిమా సెట్‌లోనే గడిపా. ఇది నాకొక ఇల్లులా మారింది. ఇప్పటివరకూ పడిన కష్టం, నీరసించిన క్షణాలు.. చివరిరోజు కావడంతో అన్నీ నా కళ్ల ముందు మెదిలాయి. ఓవైపు ఆనందం, మరోవైపు టీమ్, సెట్‌ని వీడుతున్నాననే బాధ.. ఇలా అన్నిరకాల భావోద్వేగాలతో నా మనసు నిండింది. ఈ సినిమా కోసం వర్క్ చేసిన ప్రతిఒక్కరిని ఇకపై మిస్ అవుతా. ఎంతోకాలం తర్వాత బాధతో బాగా ఏడ్చేశా. నేనెందుకు ఆవిధంగా రియాక్ట్ అయ్యానో అర్థం కాలేదు" అని రష్మిక తెలిపారు. సుకుమార్, అల్లు అర్జున్‌కు తన గురించి బాగా తెలుసని అన్నారు. వారితో తనకు మంచి అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు.





# పెళ్లి వార్తల వేళ.. రిలేషన్ షిప్‌పై కీర్తిసురేశ్ అధికారిక ప్రకటన

తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై నటి కీర్తి సురేశ్ అధికారిక ప్రకటన చేశారు. ఆంటోనీతో దిగిన ఫొటోని ఆమె ఇన్‌స్టాలో పంచుకున్నారు. దీపావళి వేడుకల్లో భాగంగా ఆయనతో కలిసి దిగిన ఫొటోని షేర్ చేస్తూ దాదాపు 15 ఏళ్ల తమ స్నేహబంధం ఇకపై జీవితాంతం కొనసాగనుందని తెలిపారు. దీనిపై పలువురు సెలబ్రిటీలు స్పందించారు. కంగ్రాట్స్ తెలుపుతున్నారు. ఈ పోస్ట్‌పై నటి రాశీఖన్నా స్పందిస్తూ.. "మేము ఇప్పుడే తెలుసుకున్నాం. కంగ్రాట్స్ లవ్" అని కామెంట్ పెట్టారు. 'గీతాంజలి' అనే మలయాళీ సినిమాతో కీర్తిసురేశ్ నటిగా ఎంట్రీ ఇచ్చారు. 'నేను శైలజ'తో ఆమె తెలుగు తెరకు పరిచయమైన విషయం తెలిసిందే. తొలి చిత్రంతోనే తెలుగు ప్రేక్షకుల మది గెలుచుకున్నారీ భామ. అనంతరం ఆమె తెలుగుతోపాటు, తమిళం, మలయాళంలో వరుస సినిమాల్లో యాక్ట్ చేశారు. 'మహానటి'తో విజయాన్ని అందుకోవడమే కాకుండా.. ఉత్తమ నటిగా జాతీయ అవార్డునూ అందుకున్నారు. కెరీర్ పరంగా వరుస సినిమాల్లో నటిస్తోన్న ఆమె త్వరలో పెళ్లి చేసుకోనున్నారంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో వార్తలు వచ్చాయి. అయితే వాటిని ఆమె ఖండించారు. తన స్నేహితుడు ఆంటోనీతో ఆమె ఏడడుగులు వేయనున్నారంటూ గత కొన్ని రోజులుగా సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇంజినీరింగ్ చదివిన ఆంటోనీ కొంతకాలం విదేశాల్లో ఉద్యోగం చేశాడని.. ప్రస్తుతం అతనికి కేరళలో పలు వ్యాపారాలు ఉన్నాయని టాక్. కాలేజీ రోజుల నుంచి కీర్తి ఆంటోనీ స్నేహితులని.. పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకుంటున్నారని వార్తలు వస్తోన్న తరుణంలో కీర్తి సురేశ్ ప్రకటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. కీర్తి సురేశ్ నటించిన 'రఘుతాత' ఇటీవల విడుదలై మిశ్రమ స్పందనలు సొంతం చేసుకుంది. ఇప్పుడామె 'రివాల్వర్ రీటా', 'బేబీ జాన్' చిత్రాల కోసం వర్క్ చేస్తున్నారు. వరుణ్ ధావన్ హీరోగా నటిస్తోన్న 'బేబీ జాన్'తో కీర్తి బాలీవుడ్‌లోకి అడుగు పెడుతున్నారు.



# అజ్ఞాతంలోనే రాంగోపాల్‌వర్మ.. ఆరు పోలీసు బృందాలతో గాలింపు

సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ రెండు రోజులుగా అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన కోసం ఆరు పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, కేరళలో ఆర్జీవీ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఆయనపై తెలుగు రాష్ట్రాల్లో 9 కేసులు నమోదయ్యాయి. విచారణకు రాకుండా ఆయన అజ్ఞాతంలోకి వెళ్లడంతో పోలీసులు గాలింపు చేపట్టారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరగనుంది. మరోవైపు తాను ఎక్కడికీ పారిపోలేదని మంగళవారం రాంగోపాల్ వర్మ వీడియో విడుదల చేశారు.ఎన్నికలకు ముందు 'వ్యూహం' సినిమా ప్రమోషన్ సమయంలో.. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు , ఆయన కుటుంబ సభ్యులతోపాటు.. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా వర్మ ఎక్స్‌లో పోస్టులు పెట్టారంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు స్టేషన్‌లో కేసు నమోదైంది. మద్దిపాడు మండల తెదేపా కార్యదర్శి ఎం. రామలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు విచారణకు హాజరు కావాలంటూ ఆయనకు నోటీసులు అందజేశారు. వాటికి స్పందించకపోవడంతో ఆయన్ను అరెస్టు చేసేందుకు ఇటీవల హైదరాబాద్‌లోని నివాసానికి వచ్చారు. అప్పటి నుంచి ఆర్జీవీ అజ్ఞాతంలో ఉన్నారు.

printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)